సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
మంగళవారం 15 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 197
పేజీలు: 08 | వెల: రూ.2:00



# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

- పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే..
- కొత్తగా 3.58లక్షల రేషన్‌కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టంలేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్‌కార్డుల పంపిణీ
- బీఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్

నల్గొండ,జులై14(సాక్ష్యం): బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2 లో..


# జలవివాదంపై కేంద్రం చొరవ

## ఇరు రాష్ట్రాల సీఎంలతో 16న పాటిల్ భేటీ

## చంద్రబాబు, రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం

న్యూఢిల్లీ/అమరావతి,జులై14(సాక్ష్యం): ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని,

మిగతా 3 లో..



## రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ

### ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్



హైదరాబాద్,జూలై14(సాక్ష్యం): రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ-ని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ-.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు

మిగతా 3 లో..

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

### కొలీజియం సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు



న్యూఢిల్లీ,జులై14(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం చేసిన సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి.

మిగతా 3 లో..

## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ,జులై14(సాక్ష్యం): విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కూడా స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు,

మిగతా 3 లో..



# సంపాదకీయం

## అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ది పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్దం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరించాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్దిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ తగలగదని గుర్తించాలి.

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

మొదటిపేజీ తరువాయి..

లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే




పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం



రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

న్యూఢిల్లీ,జులై14(సాక్ష్యం): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా దిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి. 12న హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ యూనివర్సిటీ- స్నాతకోత్సవంలో జస్టియ్ గవాయ్ పాల్గొన్నారు.

## కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

హైదరాబాద్,జులై14(సాక్ష్యం): కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు- ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు- గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు-, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు-, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ-ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు- గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు- ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

AXIS BANK LTD
లీగల్ & సపోర్ట్ టీమ్, రెండవ అంతస్తు, డోర్ నం. 31, పాత నం. 14, సౌత్ మాడ స్ట్రీట్, మైలాపోర్, చెన్నై-600 004

డిమాండ్ నోటీస్

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) లోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3(1) తో చదవబడిన సెక్షన్ 13(2) ప్రకారం)

[illegible]

SlNo:1:Ref No: AXIS/SARFAESI/SBB/JUN/2025-26 Date:19.06.2025.
[illegible]

SlNo:2:Ref No: AXIS/SARFAESI/SBB/JUN/2025-26 Date:23.06.2025.
[illegible]

SlNo:3:Ref No: AXIS/SARFAESI/SBB/JUN/2025-26 Date:23-06-2025
[illegible]

SlNo:4:Ref No: AXIS/SARFAESI/SBB/JUN/2025-26 Date:23.06.2025.
రుణగ్రహీత/హామీదారుడి పేరు: 1. మెస్సర్స్ గౌతమ్ ఎంటర్‌ప్రైజెస్ (దరఖాస్తుదారు), ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ ప్రొప్రైటర్ ద్వారా, ఇంటి నెం.8-302, రోడ్ నెం.2, న్యూ వివేకానంద నగర్, HMT రోడ్, HMT టౌన్‌షిప్, చింతల్, హైదరాబాద్, తెలంగాణ - 500054. 2. శ్రీమతి గౌరిగారి వసంత కుమారి (యజమాని) భర్త శ్రీ కరుణాకర రెడ్డి, ఇంటి నెం.8-302, రోడ్ నెం.2, న్యూ వివేకానంద నగర్, HMT రోడ్, HMT టౌన్‌షిప్, చింతల్, హైదరాబాద్, తెలంగాణ - 500054.3. శ్రీ గౌరిగారి కరుణాకర రెడ్డి (హామీదారు), S/o. గౌరిగారి కొండా రెడ్డి హౌమ్.నెం.8-302, రోడ్ నెం.2, న్యూ వివేకానంద నగర్, HMT రోడ్, HMT టౌన్‌షిప్, చింతల్, హైదరాబాద్, తెలంగాణ - 500054. లోన్ నంబర్: 1)920030069452156.2) 921060057824194. NPA తేదీ: 22.04.2025, డిమాండ్ నోటీసు తేదీ: 23.06.2025. బకాయి ఉన్న మొత్తం : A/c.920030069452156 క్రింద 05-04-2025 నాటికి రూ.15,05,667.50 (రూపాయలు పదిహేను లక్షల ఐదు వేల ఆరు వందల అరవై ఏడు మరియు యాభై పైసలు మాత్రమే) 05-04-2025 వరకు వడ్డీతో కలిపి మరియు : A/c 921060057824194 క్రింద 31-03-2025 నాటికి రూ.2,94,153.88 (రూపాయలు రెండు లక్షల తొంభై నాలుగు వేల నూట యాభై మూడు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) 31-03-2025 వరకు చెల్లించాల్సిన మొత్తం వడ్డీతో కలిపి. ఆస్తి వివరాలు: న్యూ వివేకానంద నగర్, కుత్బుల్లాపూర్ గ్రామం, మండలం మరియు మునిసిపాలిటీ, సబ్-డిస్ట్, మేడ్చల్ జిల్లా, రిజిస్ట్రార్, రంగారెడ్డి జిల్లా, రిజిస్టర్డ్ డాక్ నంబర్ 2052/2001లో గౌరిగారి కరుణాకర రెడ్డి S/o. G. కొండారెడ్డి పేరు మీద సర్వే నెం. 57, 75 మరియు 76లలో ప్లాట్ నంబర్ 46/పార్ట్‌లోని 150 చదరపు గజాలు విస్తీర్ణంలో లేదా 267 చదరపు గజాలలో 125.4 చదరపు మీటర్లు, 190 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఇం.నం.8-302, యొక్క యావత్తు మరియు సరిహద్దులుగా: ఉత్తరం: ప్లాట్ నంబర్ 56 దక్షిణం: 20 వెడల్పు గల రోడ్డు తూర్పు: ప్లాట్ నంబర్ 47 పడమర: ప్లాట్ నంబర్ 46 యొక్క మిగిలిన భాగం..

తేది: 14-07-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ICICI Home Finance
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచ్ ఆఫీస్: మొదటి అంతస్తు, యూనిట్ నం.5, శ్రీధర్స్ కృష్ణ టవర్స్, డి.నం. 26-15-27, ఎఫ్‌ఎఫ్ 5-6 ఇస్కాన్ సిటీ, నెల్లూరు సిటీ-524004
బ్రాంచ్ ఆఫీస్: డోర్ నం.23-8-156/ఎ, మొదటి అంతస్తు, ఆర్.ఆర్. ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ కాలనీ, ఎ.ఐ.ఆర్. బైపాస్ రోడ్, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, తిరుపతి-517502
బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003
బ్రాంచ్ ఆఫీస్: హైదరాబాద్-కూకట్‌పల్లి పార్ట్ ఎ యొక్క 2వ అంతస్తు, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072
బ్రాంచ్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి, డా. ఎస్.వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001

[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" అనే వాటిపై విక్రయించబడతాయి.


| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | కల్లూరు రమేష్ నాయుడు (రుణగ్రహీత) చేకూరి నలిని (సహ-రుణగ్రహీత) LAN No. LHTRU00001302062 & LHTRU00001302063 | డి.నం. 9-103/1, ఎస్.నం. 159/7 నడవల్లూర్ గ్రామం, కామకంద్రిగ పంచాయతీ, రామచంద్రాపురం మండలం, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్-517504 | రూ. 51,59, 609.00/- జులై 05, 2025 | రూ. 67,21, 200/- / రూ. 6,72, 120/- | ఆగస్టు 11, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 18, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | పైండ రవికాంత్ (రుణగ్రహీత) పి లీల సాయివర్ధని (సహ-రుణగ్రహీత) LAN No. LHDSK00001350305 | బొమ్మూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ, మహాత్మా గాంధీ రోడ్, రాజమండ్రి రూరల్, ఎస్ఆరక్ష- కడియం ఈస్ట్ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-533124లోని అసెస్‌మెంట్ నం. 2290, ఆర్ఎస్ నం. 46/4, పాత డి నం: 4-54, కొత్త డి.నం. 102-5-165లోని బిల్డింగ్ యొక్క యావత్తు | రూ. 79,02, 229.00/- జులై 05, 2025 | రూ. 97,53, 300/- / రూ. 9,75, 330/- | ఆగస్టు 11, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 18, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | డి వి ఎస్ ప్రసాద్ (రుణగ్రహీత) శివకుమార్ వెంకట దవులూరు, (సహ-రుణగ్రహీతలు) దవులూరు శ్రీలక్ష్మి, (సహ-రుణగ్రహీతలు) వీరేపల్లి ఉషా రాణి (సహ-రుణగ్రహీతలు) LAN No. LHNEL00001268254 & NHNEL00001268253 | డి.నం. 337 8 వార్డ్ నం. 15 వరదా నగర్ నెల్లూరు-524119 | రూ. 95,21, 091.00/- జులై 05, 2025 | రూ. 2,11,81, 500/- / రూ. 21,18, 150/- | ఆగస్టు 11, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 18, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | శ్రీధర్‌రెడ్డి పారమత (రుణగ్రహీత) మోహనంబ ఎం (సహ-రుణగ్రహీత) LAN No. LHTRU00001289428 | పాత డి.నం. 2-14 & న్యూ డి.నం. 2-139, ఎస్.నం.546/2, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి రోడ్, పైలర్ చిత్తూరు-517897 | రూ. 51,14, 211.00/- జులై 05, 2025 | రూ. 60,16, 343/- / రూ.6,01, 634/- | ఆగస్టు 11, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 18, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | గట్ల శ్రీధర్ (రుణగ్రహీత) గట్ల విజయ (సహ-రుణగ్రహీత) LAN No. LHSEC00001548075 | ఇంటి నం. 2-19, మేడిపల్లి గ్రామం మరియు మండలం, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500047 | రూ. 92,31, 413.00/- జులై 05, 2025 | రూ. 1,16,01, 835/- / రూ. 11,60, 184/- | ఆగస్టు 11, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 18, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | డి పూసల రావు (రుణగ్రహీత) డి వెంకట నాగమణి (సహ-రుణగ్రహీతలు) LAN No. LHRJY00001282376 & LHRJY00001282378 | డి నం. 386, రాజనగరం టు బూరుగుపుడి రోడ్, రాజనగరం గ్రామం గ్రామపంచాయతీ రాజమండ్రి-533107 | రూ. 65,09, 405.42/- జులై 05, 2025 | రూ. 1,31,90, 400/- / రూ. 13,19, 040/- | ఆగస్టు 11, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 18, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 7. | జావెద్ బిన్ సలాం (రుణగ్రహీత) నజ్మీన్ బేగం (సహ-రుణగ్రహీత) LAN No. LHDSK00001506644 & LHDSK00001506646 | ఫ్లాట్ నం.201, రెండవ అంతస్తు, ఎం జె టవర్ ఇంటి మున్సిపల్ డోర్ నం. 8-15-33/763, ప్లాట్ నం. 763/2, బ్లాక్ బి, సర్వే నం. 134/20, శాస్త్రిపురం కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి గ్రామం, జిహెచ్‌ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500077 | రూ. 30,05, 883.00/- జులై 05, 2025 | రూ. 28,08, 000/- / రూ. 2,80, 800/- | ఆగస్టు 11, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 18, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఆగస్టు 16, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఆగస్టు 16, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు [illegible] https://www.icicihfc.com [illegible]

తేది : జూలై 15, 2025
ప్రదేశం : తిరుపతి, తూర్పు గోదావరి, నెల్లూరు, చిత్తూరు, మల్కాజ్‌గిరి, రంగారెడ్డి
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

# వెన్నాడుతున్న కేసీఆర్ పాలనా వైఫల్యాలు

ఖమ్మం,జూలై14(సాక్ష్యం): కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని



గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

మొదటిపేజీ తరువాయి..

అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితుల య్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటు-ను అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.వాక్ స్వాతంత్ర్య విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అసవరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# జలవివాదంపై కేంద్రం చొరవ

మొదటిపేజీ తరువాయి..

నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు.

బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది.మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్.యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె.కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు.పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ,ఉద్యానవనాలు,ఓడరేవులు,మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.



## రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ

మొదటిపేజీ తరువాయి..

మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటు-న్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటు-ంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.


బ్యాంక్ ఆఫ్ ఇండియా-ఖైరతాబాద్ బ్రాంచ్,
హైదరాబాద్, తెలంగాణ జోన్.
IFSC: BKID0008609
SWIFT: BKIDINBBKHB
Bank of India
Relationship beyond banking

రికవరీ శాఖ
తెలంగాణ జోన్

Ref. No.: KHB:2025-26:AB:76 తేది: 05.07.2025

దిగువవారికి, శ్రీ ఎస్‌కె హుస్సేన్ నవీద్, నివాసం: 9-10-24/బి/1, రిసాల బజార్, సిద్రాలి మసీదు దగ్గర, టోలిచౌకి, గోల్కొండ, హైదరాబాద్-500018.

సర్/మేడమ్,

ఎటువంటి దురుద్దేశ్యం లేకుండా
ఖాతా- శ్రీ ఎస్‌కె ముస్సేన్ నవీద్

విషయం: తేది: 30 జూలై, 2024 నాటి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల యొక్క చర్యలపై ఆర్‌బిఐపై మాస్టర్ డైరెక్షన్ ప్రకారం రుణ ఖాతాలో ఉద్దేశ్యపూర్వక ఎగవేత యొక్క ఈవెంట్/లపై గుర్తింపు కొరకు మీ సమాధానమును కోరుతూ షోకాజు నోటీసు.

30 జూలై, 2024 (ఆర్‌బిఐ ప్రకటన) అనుసరించి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు మరియు భారీ ఎగవేతపై చర్యలు తీసుకొనుటకు ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్‌లను ఏర్పాటు చేసి బోర్డు ఆమోదించిన పాలసీ ప్రకారం ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారును గుర్తించుట కొరకు ఏర్పాటు చేసిన బ్యాంకు యొక్క గుర్తింపు కమిటీ ద్వారా జారీ చేసిన షోకాజు నోటీసు.

2. ఈ క్రింద పేరా 3లో వివరణాత్మకముగా తెలిపిన రుణ సదుపాయములకు సంబంధించి ఆర్‌బిఐ ప్రకటన క్రింద జారీ చేసిన ప్రాసెస్ ప్రకారం మిమ్ములను ఉద్దేశ్యపూర్వకముగా ఎగవేతదారుగా గుర్తించుట కొరకు తేది: 26.05.2025 జరిగిన సమావేశంలో గుర్తింపు కమిటీ ద్వారా ఆమోదించి శ్రీ ఎస్‌కె హుస్సేన్ నవీద్‌కి ఈ షోకాజు నోటీసు జారీ చేయడమైనది.

3. మీ ద్వారా అమలుపరచిన సెక్యూరిటీ పత్రములు మరియు రుణములకు సంబంధించి వివిధ తేదీలలో బ్యాంకు వారు జారీ చేసిన ఉత్తర్వు/సమాచారము రెఫర్ చేయడంతో పాటు క్రింద తెలిపిన వివరములతో మా బ్యాంకు నుండి క్రింద తెలిపిన రుణ సదుపాయములు ("క్రెడిట్ ఫెసిలిటీస్")ను పొందియున్నారు.

(రూ. లక్షలలో)

| క్ర. సం. | రుణ సదుపాయములు | మంజూరైన పరిమితి | నోటీసు తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం* |
|---|---|---|---|
| 1. | ఫండ్ ఆధారిత | 35.70 | 37.01 |
| 2. | నాన్ ఫండ్ ఆధారిత | 0.00 | 0.00 |
| | మొత్తం | 35.70 | 37.01 |

*ప్లస్ లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు అదనము.

4. తేది: 31.03.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 37.01 లక్షలు (లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు కలుపకుండా)తో మీ ఖాతా తేది: 11.10.2024న ఎన్‌పిఏగా మారింది. పలుమార్లు రిమైండర్లను పంపిననూ ఒప్పంద నిబంధనల ప్రకారం బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు నిర్లక్ష్యం వహించినారు.

5. పర్యావసనముగా మీ బంగారు రుణ ఖాతాపై పునర్విమర్శ చేయగా మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు కూడా అనుమానాస్పదము/నకిలీవిగా గుర్తించినారు. దీనిని అనుసరించి తేది: 30.07.2024 నాటి ఆర్‌బిఐ ప్రకటన ప్రకారము ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా తగిన సాక్ష్యములతో విచారించుటకు గుర్తింపు కమిటీ సమక్షమున ఈ విషయమును దాఖలు చేసినారు. ఆర్‌బిఐ ప్రకటనలోని పేరా 3(1) (టి) అనుసరించి ఒక ఉద్దేశ్యపూర్వ ఎగవేత (1) ఈ క్రింద గుర్తించిన ఒకటి లేదా ఏదైనా మరిన్ని కారణములతో మరియు రుణదాత యొక్క రుణ సదుపాయములపై చెల్లింపు/తిరిగి చెల్లింపులపై రుణగ్రహీత విఫలమైనచో అట్టి రుణగ్రహీతను ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా భావించెదరు. (ఎ) సదరు రుణగ్రహీత రుణము చెల్లించగల సామర్థ్యము కలిగి ఉండి కూడా, (బి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను మళ్లించుట, (సి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను దారి మళ్లించుట, (డి) రుణదాత ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం కొరకు రుణగ్రహీత స్థిర మరియు చరాస్తులను అమ్ముట, (ఇ) రుణగ్రహీత లేదా ప్రమోటరు పొందిన రుణ సదుపాయమును సమముగా పంచుట లేదా నిర్ధారించుటలో వైఫల్యత అంతేగాక నిబద్ధత మరియు ఇతర నియమ నిబంధనల ఆధారముగా రుణగ్రహీతకు కొంత వెసులుబాటు కల్పించినప్పటికీ రుణములు చేసినప్పటికీ వైఫల్యం చెందుట. (2) రుణదాత యొక్క ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన స్థిర మరియు చరాస్తులను అమ్ముట లేదా బకాయి తిరిగి చెల్లించుటలో తగిన బ్యాలెన్స్ లేకపోవుట, రుణదాత ద్వారా పొందిన హామీపై హామీదారు కట్టుబడి లేకపోయినందున హామీదారులు కూడా అదే విధముగా భావించుట లేదా సమాంతరంగా విభజించుటలో విఫలమైనచో కట్టుబాటుకు లోబడి కొన్ని రాయితీలు కల్పించినప్పటికీ బ్యాంకు వారికి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు.

6. క్రింద తెలిపిన కారణముల దృష్ట్యా రుణగ్రహీత ఖాతాలో ఉద్దేశ్యపూర్వ ఎగవేత/ఎగవేతకు పాల్పడినట్లు గుర్తింపు కమిటీ వారు నిర్ధారించినారు (మీ బంగారు రుణ ఖాతాలో తిరిగి మూల్యాంకణము చేసిన సమయంలో కొన్ని కారణములు కొన్ని స్పష్టతలను కనుగొనుచూ, మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు అనుమానాస్పదముగా/నకిలీవిగా గుర్తించినారు).
*రుణము/రుణ సదుపాయము పొందుట కొరకు మీరు ఉద్దేశ్యపూర్వకముగా అనుమానాస్పద/నకిలీ బంగారు ఆభరణములను తనఖాపెట్టినారు.

7. పైన తెలిపిన పరిస్థితులలో ఆర్‌బిఐ ప్రకటన క్రింద సూచించిన విధానములను అనుసరించి మిమ్ములను ఎందుకు ఉద్దేశ్యపూర్వదారులుగా ప్రకటించకూడదో తెలియజేయవలసిందిగా ఈ షోకాజు నోటీసు జారీ చేసి సదరు నోటీసుపై స్పందించాల్సిందిగా బ్యాంకు వారు మీకొక అవకాశం మంజూరు చేస్తున్నారు మరియు ఈ షోకాజు నోటీసు తేదీ నుండి 21 రోజులలోగా మీ వ్రాతపూర్వక స్పందనను దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.

8. బ్యాంకుల హక్కులకు భంగము కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనదని మీరు గమనించవలెను. తదుపరి బ్యాంకుకు తనఖా, కుదువ, ప్లెడ్జ్ మరియు ఛార్జ్ మొ॥గు॥ వాటి సెక్యూరిటీలపై అమలు చేయుటకు బ్యాంకు వారు ముందుకు సాగుతూ మరియు/లేదా ఏవైనా ఇతర సివిల్, క్రిమినల్ లేదా చట్టంలోని నిబంధనలు/సరైన మార్గదర్శకములతో చర్యలు తీసుకొనెదరు.

9. ఈ ఉత్తర్వు అందుకొన్నట్లు తెలియజేయవలసిందిగా మిమ్ములను కోరడమైనది.

గుర్తింపు కమిటీ తరఫున మరియు కొరకు
(జోనల్ మేనేజర్)
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత సంతకందారు, బ్యాంక్ ఆఫ్ ఇండియా



బ్యాంక్ ఆఫ్ ఇండియా-ఖైరతాబాద్ బ్రాంచ్,
హైదరాబాద్, తెలంగాణ జోన్.
IFSC: BKID0008609
SWIFT: BKIDINBBKHB
Bank of India
Relationship beyond banking

రికవరీ శాఖ
తెలంగాణ జోన్

Ref. No.: KHB:2025-26:AB:78 తేది: 05.07.2025

దిగువవారికి, శ్రీ అప్పనేని వెంకటేశ్వర్లు, నివాసం: 3-4-512/42, 10/3ఆర్‌టి, బర్కత్‌పుర, అరుణ స్టూడియో దగ్గర, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500027.

సర్/మేడమ్,

ఎటువంటి దురుద్దేశ్యం లేకుండా
ఖాతా- శ్రీ ఎస్‌కె ముస్సేన్ నవీద్

విషయం: తేది: 30 జూలై, 2024 నాటి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల యొక్క చర్యలపై ఆర్‌బిఐపై మాస్టర్ డైరెక్షన్ ప్రకారం రుణ ఖాతాలో ఉద్దేశ్యపూర్వక ఎగవేత యొక్క ఈవెంట్/లపై గుర్తింపు కొరకు మీ సమాధానమును కోరుతూ షోకాజు నోటీసు.

30 జూలై, 2024 (ఆర్‌బిఐ ప్రకటన) అనుసరించి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు మరియు భారీ ఎగవేతపై చర్యలు తీసుకొనుటకు ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్‌లను ఏర్పాటు చేసి బోర్డు ఆమోదించిన పాలసీ ప్రకారం ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారును గుర్తించుట కొరకు ఏర్పాటు చేసిన బ్యాంకు యొక్క గుర్తింపు కమిటీ ద్వారా జారీ చేసిన షోకాజు నోటీసు.

2. ఈ క్రింద పేరా 3లో వివరణాత్మకముగా తెలిపిన రుణ సదుపాయములకు సంబంధించి ఆర్‌బిఐ ప్రకటన క్రింద జారీ చేసిన ప్రాసెస్ ప్రకారం మిమ్ములను ఉద్దేశ్యపూర్వకముగా ఎగవేతదారుగా గుర్తించుట కొరకు తేది: 26.05.2025 జరిగిన సమావేశంలో గుర్తింపు కమిటీ ద్వారా ఆమోదించి శ్రీ అప్పనేని వెంకటేశ్వర్లుకి ఈ షోకాజు నోటీసు జారీ చేయడమైనది.

3. మీ ద్వారా అమలుపరచిన సెక్యూరిటీ పత్రములు మరియు రుణములకు సంబంధించి వివిధ తేదీలలో బ్యాంకు వారు జారీ చేసిన ఉత్తర్వు/సమాచారము రెఫర్ చేయడంతో పాటు క్రింద తెలిపిన వివరములతో మా బ్యాంకు నుండి క్రింద తెలిపిన రుణ సదుపాయములు ("క్రెడిట్ ఫెసిలిటీస్")ను పొందియున్నారు.

(రూ. లక్షలలో)

| క్ర. సం. | రుణ సదుపాయములు | మంజూరైన పరిమితి | నోటీసు తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం* |
|---|---|---|---|
| 1. | ఫండ్ ఆధారిత | 39.87 | 34.35 |
| 2. | నాన్ ఫండ్ ఆధారిత | 0.00 | 0.00 |
| | మొత్తం | 39.87 | 38.22 |

*ప్లస్ లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు అదనము.

4. తేది: 31.03.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 38.22 లక్షలు (లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు కలుపకుండా)తో మీ ఖాతా తేది: 11.10.2024న ఎన్‌పిఏగా మారింది. పలుమార్లు రిమైండర్లను పంపిననూ ఒప్పంద నిబంధనల ప్రకారం బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు నిర్లక్ష్యం వహించినారు.

5. పర్యావసనముగా మీ బంగారు రుణ ఖాతాపై పునర్విమర్శ చేయగా మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు కూడా అనుమానాస్పదము/నకిలీవిగా గుర్తించినారు. దీనిని అనుసరించి తేది: 30.07.2024 నాటి ఆర్‌బిఐ ప్రకటన ప్రకారము ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా తగిన సాక్ష్యములతో విచారించుటకు గుర్తింపు కమిటీ సమక్షమున ఈ విషయమును దాఖలు చేసినారు. ఆర్‌బిఐ ప్రకటనలోని పేరా 3(1) (టి) అనుసరించి ఒక ఉద్దేశ్యపూర్వ ఎగవేత (1) ఈ క్రింద గుర్తించిన ఒకటి లేదా ఏదైనా మరిన్ని కారణములతో మరియు రుణదాత యొక్క రుణ సదుపాయములపై చెల్లింపు/తిరిగి చెల్లింపులపై రుణగ్రహీత విఫలమైనచో అట్టి రుణగ్రహీతను ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా భావించెదరు. (ఎ) సదరు రుణగ్రహీత రుణము చెల్లించగల సామర్థ్యము కలిగి ఉండి కూడా, (బి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను మళ్లించుట, (సి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను దారి మళ్లించుట, (డి) రుణదాత ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం కొరకు రుణగ్రహీత స్థిర మరియు చరాస్తులను అమ్ముట, (ఇ) రుణగ్రహీత లేదా ప్రమోటరు పొందిన రుణ సదుపాయమును సమముగా పంచుట లేదా నిర్ధారించుటలో వైఫల్యత అంతేగాక నిబద్ధత మరియు ఇతర నియమ నిబంధనల ఆధారముగా రుణగ్రహీతకు కొంత వెసులుబాటు కల్పించినప్పటికీ రుణములు చేసినప్పటికీ వైఫల్యం చెందుట. (2) రుణదాత యొక్క ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన స్థిర మరియు చరాస్తులను అమ్ముట లేదా బకాయి తిరిగి చెల్లించుటలో తగిన బ్యాలెన్స్ లేకపోవుట, రుణదాత ద్వారా పొందిన హామీపై హామీదారు కట్టుబడి లేకపోయినందున హామీదారులు కూడా అదే విధముగా భావించుట లేదా సమాంతరంగా విభజించుటలో విఫలమైనచో కట్టుబాటుకు లోబడి కొన్ని రాయితీలు కల్పించినప్పటికీ బ్యాంకు వారికి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు.

6. క్రింద తెలిపిన కారణముల దృష్ట్యా రుణగ్రహీత ఖాతాలో ఉద్దేశ్యపూర్వ ఎగవేత/ఎగవేతకు పాల్పడినట్లు గుర్తింపు కమిటీ వారు నిర్ధారించినారు (మీ బంగారు రుణ ఖాతాలో తిరిగి మూల్యాంకణము చేసిన సమయంలో కొన్ని కారణములు కొన్ని స్పష్టతలను కనుగొనుచూ, మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు అనుమానాస్పదముగా/నకిలీవిగా గుర్తించినారు).
*రుణము/రుణ సదుపాయము పొందుట కొరకు మీరు ఉద్దేశ్యపూర్వకముగా అనుమానాస్పద/నకిలీ బంగారు ఆభరణములను తనఖాపెట్టినారు.

7. పైన తెలిపిన పరిస్థితులలో ఆర్‌బిఐ ప్రకటన క్రింద సూచించిన విధానములను అనుసరించి మిమ్ములను ఎందుకు ఉద్దేశ్యపూర్వదారులుగా ప్రకటించకూడదో తెలియజేయవలసిందిగా ఈ షోకాజు నోటీసు జారీ చేసి సదరు నోటీసుపై స్పందించాల్సిందిగా బ్యాంకు వారు మీకొక అవకాశం మంజూరు చేస్తున్నారు మరియు ఈ షోకాజు నోటీసు తేదీ నుండి 21 రోజులలోగా మీ వ్రాతపూర్వక స్పందనను దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.

8. బ్యాంకుల హక్కులకు భంగము కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనదని మీరు గమనించవలెను. తదుపరి బ్యాంకుకు తనఖా, కుదువ, ప్లెడ్జ్ మరియు ఛార్జ్ మొ॥గు॥ వాటి సెక్యూరిటీలపై అమలు చేయుటకు బ్యాంకు వారు ముందుకు సాగుతూ మరియు/లేదా ఏవైనా ఇతర సివిల్, క్రిమినల్ లేదా చట్టంలోని నిబంధనలు/సరైన మార్గదర్శకములతో చర్యలు తీసుకొనెదరు.

9. ఈ ఉత్తర్వు అందుకొన్నట్లు తెలియజేయవలసిందిగా మిమ్ములను కోరడమైనది.

గుర్తింపు కమిటీ తరఫున మరియు కొరకు
(జోనల్ మేనేజర్)
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత సంతకందారు, బ్యాంక్ ఆఫ్ ఇండియా


# లార్డ్స్ టెస్ట్‌లో టీమిండియా ఓటమి

లండన్,జులై14(సాక్ష్యం): లార్డ్స్‌లో జరిగిన ఉత్కంఠభరిత టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు భారత్‌పై 22 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఈ విజయంతో ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంలో నిలిచింది. భారత ఆటగాడు రవీంద్ర జడేజా చివరి వరకు అద్భుతంగా పోరాడినప్పటికీ, జట్టుకు ఫలితం లేకుండా పోయింది. ఈ మ్యాచ్‌లో జడేజా చేసిన కృషి అభిమానులను ఆకట్టుకున్నప్పటికీ, అది చివరకు జట్టును గెలిపించలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు అద్భుతంగా టీ-మిండియాను కట్టడి చేశారు. వారి నిరంతర ఒత్తిడి, వ్యూహాత్మక బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా, ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్లు ఆండర్సన్, బ్రాడ్ కీలక వికెట్లు- తీసుకుని భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. భారత బ్యాట్స్‌మెన్ ఈ ఒత్తిడిని తట్టు-కోలేక, కీలక సమయాల్లో వికెట్లు- కోల్పోయారు. జడేజా మాత్రం చివరి వరకు పట్టు-దలతో ఆడాడు. అతని ఆట భారత జట్టు-కు గెలుస్తామని అనిపించినప్పటికీ, ఇంగ్లండ్ బౌలర్ల దాడి ముందు ఆ ఆశలు ఆవిరయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు అద్భుతంగా టీమిండియాను కట్టడి చేశారు. వారి నిరంతర ఒత్తిడి, వ్యూహాత్మక బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా, ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్లు ఆండర్సన్, బ్రాడ్ కీలక వికెట్లు- తీసుకుని భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. భారత బ్యాట్స్‌మెన్ ఈ ఒత్తిడిని తట్టు-కోలేక, కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయారు. జడేజా మాత్రం చివరి వరకు పట్టు-దలతో ఆడాడు. అతని ఆట భారత జట్టు-కు గెలుస్తామని అనిపించినప్పటికీ, ఇంగ్లండ్ బౌలర్ల దాడి ముందు ఆ ఆశలు ఆవిరయ్యాయి. సోమవారం లార్డ్స్ -టె-స్ట్ చివరి రోజున, ఆతిథ్య జట్టు- భారత జట్టు-ను 170 పరుగులకు ఆలౌట్ చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో, ఇంగ్లాండ్ భారతదేశంతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో ఉంది. అంతకుముందు, బెన్ స్టోక్స్ జట్టు లీడ్స్ టెస్ట్‌లో భారత్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించింది. అదే సమయంలో, భారత జట్టు రెండవ -టెస్ట్ ను 336 పరుగుల తేడాతో గెలుచుకుంది. లార్డ్స్ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో 10 వికెట్లకు 387 పరుగులు చేసింది. వారి తరఫున జో రూట్ 104 పరుగులు, జేమీ స్మిత్, బ్రైడాన్ కార్స్ వరుసగా 51, 56 పరుగులు చేశారు. ఆ తర్వాత భారత్ కూడా 10 వికెట్లకు 387 పరుగులు చేసింది. వారి తరఫున కేఎల్ రాహుల్ 100, రిషబ్ పంత్ 74, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 10 వికెట్లు- కోల్పోయి 192 పరుగులు చేసి భారత్ ముందు 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశిరచింది.

# కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

### ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి
### మండలి ఛైర్మన్‌కు తీన్మార్ మల్లన్న వినతి

హైదరాబాద్,జులై14(సాక్ష్యం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు- ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ



పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు. దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.


బ్యాంక్ ఆఫ్ ఇండియా-ఖైరతాబాద్ బ్రాంచ్
హైదరాబాద్, తెలంగాణ జోన్.
IFSC:- BKID0008609
SWIFT:-BKIDINBBKHB
Bank of India
Relationship beyond banking

రికవరీ శాఖ
తెలంగాణ జోన్

Ref. No.: KHB:2025-26:AB:79 తేది: 05.07.2025

దిగువ వారికి, శ్రీ విశాల్ జాహర్
నివాసం: నెం.7-1-307/15, సుభాష్ నగర్, బి కె గూడ,
మూసాపేట్, హైదరాబాద్-500018.
సర్/ మేడమ్,

ఎటువంటి దురుద్దేశ్యం లేకుండా
ఖాతా - శ్రీ. విశాల్ జాహర్

విషయం: తేది. 30 జూలై, 2024 నాటి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల యొక్క చర్యలపై RBI మాస్టర్ డైరెక్షన్ ప్రకారం రుణ ఖాతాలో ఉద్దేశ్యపూర్వక ఎగవేత యొక్క ఈవెంట్స్‌పై గుర్తింపు కొరకు మీ సమాధానమును కోరుతూ షోకాజ్ నోటీసు.

30 జూలై, 2024 (RBI ప్రకటన) అనుసరించి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు మరియు భారీ ఎగవేతపై చర్యలు తీసుకొనుటకు RBI మాస్టర్ డైరెక్షన్‌లను ఏర్పాటు చేసి బోర్డు ఆమోదించిన పాలసీ ప్రకారం ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారును గుర్తించుట కొరకు ఏర్పాటు చేసిన బ్యాంకు యొక్క గుర్తింపు కమిటీ ద్వారా జారీ చేసిన షోకాజు నోటీసు.

02. ఈ క్రింద పేరా 3లో వివరణాత్మకముగా తెలిపిన రుణ సదుపాయాములకు సంబంధించి RBI ప్రకటన క్రింద జారీ చేసిన ప్రాసెస్ ప్రకారం మిమ్ములను ఉద్దేశ్యపూర్వకముగా ఎగవేతదారుగా గుర్తించుట కొరకు తేది.26.05.2025 జరిగిన సమావేశంలో గుర్తింపు కమిటీ ద్వారా ఆమోదించి శ్రీ విశాల్ జాహర్ కు ఈ షోకాజు నోటీసు జారీ చేయడమైనది.

03. మీ ద్వారా అమలుపరిచిన సెక్యూరిటీ పత్రములు మరియు రుణములకు సంబంధించి వివిధ తేదీలలో బ్యాంకు వారు జారీ చేసిన ఉత్తర్వు/ సమాచారము రెఫర్ చేయడంతో పాటు క్రింద తెలిపిన వివరములతో మా బ్యాంకు నుండి క్రింద తెలిపిన రుణ సదుపాయాములు (క్రెడిట్ ఫెసిలిటీస్) ను పొందియున్నారు.

(రూ. లక్షలలో)

| క్ర. సం. | రుణ సదుపాయములు | మంజూరైన పరిమితి | నోటీసు తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1. | ఫండ్ ఆధారిత | 34.15 | 33.97 |
| 2. | నాన్ ఫండ్ ఆధారిత | 0.00 | 0.00 |
| | మొత్తం | 34.15 | 33.97 |

* ప్లస్ లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు అదనము

4. తేది.31.03.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ.33.97 లక్షలు (లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు కలుపకుండా)తో మీ ఖాతా తేది.11.10.2024న NPA గా మారింది. పలుమార్లు రిమైండర్లను పంపిననూ ఒప్పంద నిబంధనల ప్రకారం బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు నిర్లక్ష్యం వహించినారు.

5. పర్యావసనముగా మీ బంగారు రుణ ఖాతాపై పునర్విమర్శ చేయగా మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు కూడా అనుమానాస్పదము/ నకిలీవిగా గుర్తించినారు. దీనిని అనుసరించి తేది.30.07.2024 నాటి RBI ప్రకటన ప్రకారము ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా తగిన సాక్ష్యములతో విచారించుటకు గుర్తింపు కమిటీ సమక్షమున ఈ విషయమును దాఖలు చేసినారు. RBI ప్రకటనలోని పేరా 3 (1) (టి) అనుసరించి ఒక ఉద్దేశ్యపూర్వ ఎగవేత (1) ఈ క్రింద గుర్తించిన ఒకటి లేదా ఏదైనా మరిన్ని కారణములతో మరియు రుణదాత యొక్క రుణ సదుపాయములపై చెల్లింపు/ తిరిగి చెల్లింపులపై రుణగ్రహీత విఫలమైనచో అట్టి రుణగ్రహీతను ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా భావించెదరు. (ఎ) సదరు రుణగ్రహీత రుణము చెల్లించగల సామర్థ్యము కలిగి ఉండి కూడా (బి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను మళ్లించుట (సి) దాతనుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను దారి మళ్లించుట. (డి) రుణదాత ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం కొరకు రుణగ్రహీత స్థిర మరియు చరాస్తులను అమ్ముట (ఇ) రుణగ్రహీత లేదా ప్రమోటరు పొందిన రుణ సదుపాయమును సమముగా పంచుట లేదా నిర్ధారించుటలో వైఫల్యత అంతేగాక నిబద్ధత మరియు ఇతర నియమ నిబంధనల ఆధారముగా రుణగ్రహీతకు కొంత వెసులుబాటు కల్పించినప్పటికీ రుణములు చేసినప్పటికీ వైఫల్యం చెందుట. (2) రుణదాత యొక్క ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన స్థిర మరియు చరాస్తులను అమ్ముట లేదా బకాయి తిరిగి చెల్లించుటలో తగిన బ్యాలెన్స్ లేకపోవుట, రుణదాత ద్వారా పొందిన హామీపై హామీదారు కట్టుబడి లేకపోయినందున హామీదారులు కూడా అదే విధముగా భావించుట లేదా సమాంతరంగా విభజించుటలో విఫలమైనచో కట్టుబాటుకు లోబడి కొన్ని రాయితీలు కల్పించినప్పటికీ బ్యాంకు వారికి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు.

6. క్రింద తెలిపిన కారణముల దృష్ట్యా రుణగ్రహీత ఖాతాలో ఉద్దేశ్యపూర్వ ఎగవేత / ఎగవేతకు పాల్పడినట్లు గుర్తింపు కమిటీ వారు నిర్ధారించినారు. (మీ బంగారు రుణ ఖాతాలో తిరిగి మూల్యాంకణము చేసిన సమయంలో కొన్ని కారణములు కొన్ని స్పష్టతలను కనుగొనుచూ, మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు అనుమానస్పదముగా/ నకిలీవిగా గుర్తించినారు.
రుణము/ రుణ సదుపాయాము పొందుట కొరకు మీరు ఉద్దేశ్యపూర్వకముగా అనుమానస్పద/ నకిలీ బంగారు ఆభరణములను తనఖాపెట్టినారు.

7. పైన తెలిపిన పరిస్థితులలో RBI ప్రకటన క్రింద సూచించిన విధానములను అనుసరించి మిమ్ములను ఎందుకు ఉద్దేశ్యపూర్వదారులుగా ప్రకటించకూడదో తెలియజేయవలసిందిగా ఈ షోకాజు నోటీసు జారీ చేసి సదరు నోటీసుపై స్పందించాల్సిందిగా బ్యాంకు వారు మీకొక అవకాశం మంజూరు చేస్తున్నారు మరియు ఈ షోకాజు నోటీసు తేదీనుండి 21 రోజులలోగా మీ వ్రాతపూర్వక స్పందనను దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.

8. బ్యాంకుల హక్కులకు భంగము కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనదని మీరు గమనించవలెను తదుపరి బ్యాంకుకు తనఖా, కుదువ/ ప్లెడ్జ్ మరియు ఛార్జ్ మొ॥గు వాటి సెక్యూరిటీలపై అమలు చేయుటకు బ్యాంకు వారు ముందుకు సాగుతూ మరియు/ లేదా ఏదైనా ఇతర సివిల్, క్రిమినల్ లేదా చట్టంలోని నిబంధనలు/ సరైన మార్గదర్శకములతో చర్యలు తీసుకొనెదరు.

9. ఈ ఉత్తర్వు అందుకొన్నట్లు తెలియజేయవలసిందిగా మిమ్ములను కోరడమైనది.

గుర్తింపు కమిటీ తరఫున మరియు కొరకు.
(జోనల్ మేనేజర్)
ప్రదేశము: హైదరాబాద్ అధీకృత సంతకందారు, బ్యాంక్ ఆఫ్ ఇండియా



బ్యాంక్ ఆఫ్ ఇండియా-ఖైరతాబాద్ బ్రాంచ్,
హైదరాబాద్, తెలంగాణ జోన్.
IFSC: BKID0008609
SWIFT: BKIDINBBKHB
Bank of India
Relationship beyond banking

రికవరీ శాఖ
తెలంగాణ జోన్

Ref. No.: TELZO:RD:SA:2025-26:61 తేది: 05.07.2025

దిగువవారికి, శ్రీ షేక్ ఫయాజ్ వలి, నివాసం: ఫ్లాట్ ఎస్, రిశాల్ బజార్, సిద్రాలి మసీదు దగ్గర, టోలిచౌకి, గోల్కొండ, హైదరాబాద్-500018.

సర్/మేడమ్,

ఎటువంటి దురుద్దేశ్యం లేకుండా
ఖాతా- శ్రీ షేక్ ఫయాజ్ వలి

విషయం: తేది: 30 జూలై, 2024 నాటి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల యొక్క చర్యలపై ఆర్‌బిఐపై మాస్టర్ డైరెక్షన్ ప్రకారం రుణ ఖాతాలో ఉద్దేశ్యపూర్వక ఎగవేత యొక్క ఈవెంట్/లపై గుర్తింపు కొరకు మీ సమాధానమును కోరుతూ షోకాజు నోటీసు.

30 జూలై, 2024 (ఆర్‌బిఐ ప్రకటన) అనుసరించి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు మరియు భారీ ఎగవేతపై చర్యలు తీసుకొనుటకు ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్‌లను ఏర్పాటు చేసి బోర్డు ఆమోదించిన పాలసీ ప్రకారం ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారును గుర్తించుట కొరకు ఏర్పాటు చేసిన బ్యాంకు యొక్క గుర్తింపు కమిటీ ద్వారా జారీ చేసిన షోకాజు నోటీసు.

2. ఈ క్రింద పేరా 3లో వివరణాత్మకముగా తెలిపిన రుణ సదుపాయములకు సంబంధించి ఆర్‌బిఐ ప్రకటన క్రింద జారీ చేసిన ప్రాసెస్ ప్రకారం మిమ్ములను ఉద్దేశ్యపూర్వకముగా ఎగవేతదారుగా గుర్తించుట కొరకు తేది: 26.05.2025 జరిగిన సమావేశంలో గుర్తింపు కమిటీ ద్వారా ఆమోదించి శ్రీ షేక్ ఫయాజ్ వలికి ఈ షోకాజు నోటీసు జారీ చేయడమైనది.

3. మీ ద్వారా అమలుపరచిన సెక్యూరిటీ పత్రములు మరియు రుణములకు సంబంధించి వివిధ తేదీలలో బ్యాంకు వారు జారీ చేసిన ఉత్తర్వు/సమాచారము రెఫర్ చేయడంతో పాటు క్రింద తెలిపిన వివరములతో మా బ్యాంకు నుండి క్రింద తెలిపిన రుణ సదుపాయములు ("క్రెడిట్ ఫెసిలిటీస్")ను పొందియున్నారు.

(రూ. లక్షలలో)

| క్ర. సం. | రుణ సదుపాయములు | మంజూరైన పరిమితి | నోటీసు తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం* |
|---|---|---|---|
| 1. | ఫండ్ ఆధారిత | 35.24 | 33.79 |
| 2. | నాన్ ఫండ్ ఆధారిత | 0.00 | 0.00 |
| | మొత్తం | 35.24 | 33.79 |

*ప్లస్ లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు అదనము.

4. తేది: 31.03.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 35.15 లక్షలు (లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు కలుపకుండా)తో మీ ఖాతా తేది: 11.10.2024న ఎన్‌పిఏగా మారింది. పలుమార్లు రిమైండర్లను పంపిననూ ఒప్పంద నిబంధనల ప్రకారం బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు నిర్లక్ష్యం వహించినారు.

5. పర్యావసనముగా మీ బంగారు రుణ ఖాతాపై పునర్విమర్శ చేయగా మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు కూడా అనుమానాస్పదము/నకిలీవిగా గుర్తించినారు. దీనిని అనుసరించి తేది: 30.07.2024 నాటి ఆర్‌బిఐ ప్రకటన ప్రకారము ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా తగిన సాక్ష్యములతో విచారించుటకు గుర్తింపు కమిటీ సమక్షమున ఈ విషయమును దాఖలు చేసినారు. ఆర్‌బిఐ ప్రకటనలోని పేరా 3(1) (టి) అనుసరించి ఒక ఉద్దేశ్యపూర్వ ఎగవేత (1) ఈ క్రింద గుర్తించిన ఒకటి లేదా ఏదైనా మరిన్ని కారణములతో మరియు రుణదాత యొక్క రుణ సదుపాయములపై చెల్లింపు/తిరిగి చెల్లింపులపై రుణగ్రహీత విఫలమైనచో అట్టి రుణగ్రహీతను ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా భావించెదరు. (ఎ) సదరు రుణగ్రహీత రుణము చెల్లించగల సామర్థ్యము కలిగి ఉండి కూడా, (బి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను మళ్లించుట, (సి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను దారి మళ్లించుట, (డి) రుణదాత ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం కొరకు రుణగ్రహీత స్థిర మరియు చరాస్తులను అమ్ముట, (ఇ) రుణగ్రహీత లేదా ప్రమోటరు పొందిన రుణ సదుపాయమును సమముగా పంచుట లేదా నిర్ధారించుటలో వైఫల్యత అంతేగాక నిబద్ధత మరియు ఇతర నియమ నిబంధనల ఆధారముగా రుణగ్రహీతకు కొంత వెసులుబాటు కల్పించినప్పటికీ రుణములు చేసినప్పటికీ వైఫల్యం చెందుట. (2) రుణదాత యొక్క ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన స్థిర మరియు చరాస్తులను అమ్ముట లేదా బకాయి తిరిగి చెల్లించుటలో తగిన బ్యాలెన్స్ లేకపోవుట, రుణదాత ద్వారా పొందిన హామీపై హామీదారు కట్టుబడి లేకపోయినందున హామీదారులు కూడా అదే విధముగా భావించుట లేదా సమాంతరంగా విభజించుటలో విఫలమైనచో కట్టుబాటుకు లోబడి కొన్ని రాయితీలు కల్పించినప్పటికీ బ్యాంకు వారికి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు.

6. క్రింద తెలిపిన కారణముల దృష్ట్యా రుణగ్రహీత ఖాతాలో ఉద్దేశ్యపూర్వ ఎగవేత/ఎగవేతకు పాల్పడినట్లు గుర్తింపు కమిటీ వారు నిర్ధారించినారు (మీ బంగారు రుణ ఖాతాలో తిరిగి మూల్యాంకణము చేసిన సమయంలో కొన్ని కారణములు కొన్ని స్పష్టతలను కనుగొనుచూ, మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు అనుమానాస్పదముగా/నకిలీవిగా గుర్తించినారు).
*రుణము/రుణ సదుపాయము పొందుట కొరకు మీరు ఉద్దేశ్యపూర్వకముగా అనుమానాస్పద/నకిలీ బంగారు ఆభరణములను తనఖాపెట్టినారు.

7. పైన తెలిపిన పరిస్థితులలో ఆర్‌బిఐ ప్రకటన క్రింద సూచించిన విధానములను అనుసరించి మిమ్ములను ఎందుకు ఉద్దేశ్యపూర్వదారులుగా ప్రకటించకూడదో తెలియజేయవలసిందిగా ఈ షోకాజు నోటీసు జారీ చేసి సదరు నోటీసుపై స్పందించాల్సిందిగా బ్యాంకు వారు మీకొక అవకాశం మంజూరు చేస్తున్నారు మరియు ఈ షోకాజు నోటీసు తేదీ నుండి 21 రోజులలోగా మీ వ్రాతపూర్వక స్పందనను దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.

8. బ్యాంకుల హక్కులకు భంగము కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనదని మీరు గమనించవలెను. తదుపరి బ్యాంకుకు తనఖా, కుదువ, ప్లెడ్జ్ మరియు ఛార్జ్ మొ॥గు॥ వాటి సెక్యూరిటీలపై అమలు చేయుటకు బ్యాంకు వారు ముందుకు సాగుతూ మరియు/లేదా ఏవైనా ఇతర సివిల్, క్రిమినల్ లేదా చట్టంలోని నిబంధనలు/సరైన మార్గదర్శకములతో చర్యలు తీసుకొనెదరు.

9. ఈ ఉత్తర్వు అందుకొన్నట్లు తెలియజేయవలసిందిగా మిమ్ములను కోరడమైనది.

గుర్తింపు కమిటీ తరఫున మరియు కొరకు
(జోనల్ మేనేజర్)
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత సంతకందారు, బ్యాంక్ ఆఫ్ ఇండియా



బ్యాంక్ ఆఫ్ ఇండియా-ఖైరతాబాద్ బ్రాంచ్,
హైదరాబాద్, తెలంగాణ జోన్.
IFSC: BKID0008609
SWIFT: BKIDINBBKHB
Bank of India
Relationship beyond banking

రికవరీ శాఖ
తెలంగాణ జోన్

Ref. No.: KHB:2025-26:AB:77 తేది: 05.07.2025

దిగువవారికి, శ్రీ అప్పనేని సాయి శరణ్, నివాసం: 3 4 520 నుండి 526, ప్రగతి ప్రైడ్, అరుణ స్టుడియో ఎదురుగా, బర్కత్‌పుర, కాచిగూడ, హైదరాబాద్-500027.

సర్/మేడమ్,

ఎటువంటి దురుద్దేశ్యం లేకుండా
ఖాతా- శ్రీ ఎస్‌కె ముస్సేన్ నవీద్

విషయం: తేది: 30 జూలై, 2024 నాటి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల యొక్క చర్యలపై ఆర్‌బిఐపై మాస్టర్ డైరెక్షన్ ప్రకారం రుణ ఖాతాలో ఉద్దేశ్యపూర్వక ఎగవేత యొక్క ఈవెంట్/లపై గుర్తింపు కొరకు మీ సమాధానమును కోరుతూ షోకాజు నోటీసు.

30 జూలై, 2024 (ఆర్‌బిఐ ప్రకటన) అనుసరించి ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు మరియు భారీ ఎగవేతపై చర్యలు తీసుకొనుటకు ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్‌లను ఏర్పాటు చేసి బోర్డు ఆమోదించిన పాలసీ ప్రకారం ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారును గుర్తించుట కొరకు ఏర్పాటు చేసిన బ్యాంకు యొక్క గుర్తింపు కమిటీ ద్వారా జారీ చేసిన షోకాజు నోటీసు.

2. ఈ క్రింద పేరా 3లో వివరణాత్మకముగా తెలిపిన రుణ సదుపాయములకు సంబంధించి ఆర్‌బిఐ ప్రకటన క్రింద జారీ చేసిన ప్రాసెస్ ప్రకారం మిమ్ములను ఉద్దేశ్యపూర్వకముగా ఎగవేతదారుగా గుర్తించుట కొరకు తేది: 26.05.2025 జరిగిన సమావేశంలో గుర్తింపు కమిటీ ద్వారా ఆమోదించి శ్రీ అప్పనేని సాయి శరణ్ కి ఈ షోకాజు నోటీసు జారీ చేయడమైనది.

3. మీ ద్వారా అమలుపరచిన సెక్యూరిటీ పత్రములు మరియు రుణములకు సంబంధించి వివిధ తేదీలలో బ్యాంకు వారు జారీ చేసిన ఉత్తర్వు/సమాచారము రెఫర్ చేయడంతో పాటు క్రింద తెలిపిన వివరములతో మా బ్యాంకు నుండి క్రింద తెలిపిన రుణ సదుపాయములు ("క్రెడిట్ ఫెసిలిటీస్")ను పొందియున్నారు.

(రూ. లక్షలలో)

| క్ర. సం. | రుణ సదుపాయములు | మంజూరైన పరిమితి | నోటీసు తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం* |
|---|---|---|---|
| 1. | ఫండ్ ఆధారిత | 42.59 | 34.35 |
| 2. | నాన్ ఫండ్ ఆధారిత | 0.00 | 0.00 |
| | మొత్తం | 42.59 | 34.35 |

*ప్లస్ లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు అదనము.

4. తేది: 31.03.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 34.35 లక్షలు (లెక్కించని వడ్డీ, వ్యయములు మరియు ఛార్జీలు కలుపకుండా)తో మీ ఖాతా తేది: 11.10.2024న ఎన్‌పిఏగా మారింది. పలుమార్లు రిమైండర్లను పంపిననూ ఒప్పంద నిబంధనల ప్రకారం బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు నిర్లక్ష్యం వహించినారు.

5. పర్యావసనముగా మీ బంగారు రుణ ఖాతాపై పునర్విమర్శ చేయగా మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు కూడా అనుమానాస్పదము/నకిలీవిగా గుర్తించినారు. దీనిని అనుసరించి తేది: 30.07.2024 నాటి ఆర్‌బిఐ ప్రకటన ప్రకారము ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా తగిన సాక్ష్యములతో విచారించుటకు గుర్తింపు కమిటీ సమక్షమున ఈ విషయమును దాఖలు చేసినారు. ఆర్‌బిఐ ప్రకటనలోని పేరా 3(1) (టి) అనుసరించి ఒక ఉద్దేశ్యపూర్వ ఎగవేత (1) ఈ క్రింద గుర్తించిన ఒకటి లేదా ఏదైనా మరిన్ని కారణములతో మరియు రుణదాత యొక్క రుణ సదుపాయములపై చెల్లింపు/తిరిగి చెల్లింపులపై రుణగ్రహీత విఫలమైనచో అట్టి రుణగ్రహీతను ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారుగా భావించెదరు. (ఎ) సదరు రుణగ్రహీత రుణము చెల్లించగల సామర్థ్యము కలిగి ఉండి కూడా, (బి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను మళ్లించుట, (సి) దాత నుండి పొందిన రుణ సదుపాయము క్రింద నిధులను దారి మళ్లించుట, (డి) రుణదాత ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం కొరకు రుణగ్రహీత స్థిర మరియు చరాస్తులను అమ్ముట, (ఇ) రుణగ్రహీత లేదా ప్రమోటరు పొందిన రుణ సదుపాయమును సమముగా పంచుట లేదా నిర్ధారించుటలో వైఫల్యత అంతేగాక నిబద్ధత మరియు ఇతర నియమ నిబంధనల ఆధారముగా రుణగ్రహీతకు కొంత వెసులుబాటు కల్పించినప్పటికీ రుణములు చేసినప్పటికీ వైఫల్యం చెందుట. (2) రుణదాత యొక్క ఆమోదం లేకుండా రుణ సదుపాయం పొందు ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన స్థిర మరియు చరాస్తులను అమ్ముట లేదా బకాయి తిరిగి చెల్లించుటలో తగిన బ్యాలెన్స్ లేకపోవుట, రుణదాత ద్వారా పొందిన హామీపై హామీదారు కట్టుబడి లేకపోయినందున హామీదారులు కూడా అదే విధముగా భావించుట లేదా సమాంతరంగా విభజించుటలో విఫలమైనచో కట్టుబాటుకు లోబడి కొన్ని రాయితీలు కల్పించినప్పటికీ బ్యాంకు వారికి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు.

6. క్రింద తెలిపిన కారణముల దృష్ట్యా రుణగ్రహీత ఖాతాలో ఉద్దేశ్యపూర్వ ఎగవేత/ఎగవేతకు పాల్పడినట్లు గుర్తింపు కమిటీ వారు నిర్ధారించినారు (మీ బంగారు రుణ ఖాతాలో తిరిగి మూల్యాంకణము చేసిన సమయంలో కొన్ని కారణములు కొన్ని స్పష్టతలను కనుగొనుచూ, మీ ద్వారా సెక్యూరిటీగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములు అనుమానాస్పదముగా/నకిలీవిగా గుర్తించినారు).
*రుణము/రుణ సదుపాయము పొందుట కొరకు మీరు ఉద్దేశ్యపూర్వకముగా అనుమానాస్పద/నకిలీ బంగారు ఆభరణములను తనఖాపెట్టినారు.

7. పైన తెలిపిన పరిస్థితులలో ఆర్‌బిఐ ప్రకటన క్రింద సూచించిన విధానములను అనుసరించి మిమ్ములను ఎందుకు ఉద్దేశ్యపూర్వదారులుగా ప్రకటించకూడదో తెలియజేయవలసిందిగా ఈ షోకాజు నోటీసు జారీ చేసి సదరు నోటీసుపై స్పందించాల్సిందిగా బ్యాంకు వారు మీకొక అవకాశం మంజూరు చేస్తున్నారు మరియు ఈ షోకాజు నోటీసు తేదీ నుండి 21 రోజులలోగా మీ వ్రాతపూర్వక స్పందనను దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.

8. బ్యాంకుల హక్కులకు భంగము కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనదని మీరు గమనించవలెను. తదుపరి బ్యాంకుకు తనఖా, కుదువ, ప్లెడ్జ్ మరియు ఛార్జ్ మొ॥గు॥ వాటి సెక్యూరిటీలపై అమలు చేయుటకు బ్యాంకు వారు ముందుకు సాగుతూ మరియు/లేదా ఏవైనా ఇతర సివిల్, క్రిమినల్ లేదా చట్టంలోని నిబంధనలు/సరైన మార్గదర్శకములతో చర్యలు తీసుకొనెదరు.

9. ఈ ఉత్తర్వు అందుకొన్నట్లు తెలియజేయవలసిందిగా మిమ్ములను కోరడమైనది.

గుర్తింపు కమిటీ తరఫున మరియు కొరకు
(జోనల్ మేనేజర్)
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత సంతకందారు, బ్యాంక్ ఆఫ్ ఇండియా

# పర్యావరణ పరిరక్షణకు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్

ఖానాపురం జులై14 (సాక్ష్యం న్యూస్ ) :
పంట సాగులో యూరియా ఇతర రసాయన ఎరువులను వాడి పర్యావరణం , ఇతర జీవరాశులకు నష్టం జరుగకుండా వాటి పరిరక్షణను రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఖానాపురం మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు “ ఏరువాక-సాగుబడి” వివిధ పంటలపై సమగ్ర యాజమాన్య పద్ధతుల అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, వ్యవసాయ యూనివర్సిటీ సిఫారసుల మేరకే, వివిధ రకాలైన ఎరువులు , పురుగుమందులు వాడుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి యూరియా పంట దశను అనుసరించి, కచ్చితంగా అవసరం మేరకు నిరంతరాయంగా రైతులకు సరఫరా చేయబడుతుందని, ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దన్నారు. వరి పంట మొత్తం కాలంలో ఒక ఎకరానికి మూడు దఫాలలో వేయాలని వివరించారు. వరి నాటు వేసిన 15 రోజులకు 30 కిలోలు యూరియా ,తరువాత30 రోజులకు 35 కిలోలు ,చిరు పొట్ట దశ లో 31 కిలోలు మాత్రమే వాడవలెనని తెలిపారు. యూరియా మోతాదును, తగ్గించి ,మనకు ఇటీవల నుండి అందుబాటులో దొరుకుతున్నటువంటి ,నానో ఫ్లస్ ద్రవరూప యూరియా 20 శాతం (డబ్ల్యు /వి) ను ఒక అర లీటర్ (ధరరూ 220)/ఒక ఎకరానికి నేరుగా వరి పంట పైన స్ప్రేయర్/డ్రోన్ తో గాని పిచికారి చేసుకోవచ్చునన్నారు. నానో ఫ్లస్ ద్రవ రూప యూరియాను వాడటం వలన, గ్రీన్ హౌస్ వాయువుల ప్రభావం పర్యావరణం పై ఉ ఒడదన్నారు. వరి పత్రాల పైన, ఎక్కువ విస్తీర్ణంలో, నత్రజని వ్యాప్తి ఆరోగ్యవంతముగా పెరుగుదల ఉండి, సరియైన నాణ్యమైన పంట దిగుబడి వస్తుందన్నారు. నానో ఫ్లస్ ద్రవరూప యూరియా, మృత్తిక లోపలికి ఇంకిపోయే నష్టం ఉండదు. ఇట్టి నానో ఫ్లస్ ద్రవరూప యూరియాను, వరి పంటయే కాకుండా, పత్తి, మొక్కజొన్న ,



సరైన అధిక మోతాదులో అయ్యి, వరి పత్రాలచే అత్యంత సూక్ష్మ రూపంలో ఉన్న నత్రజని వేగంగా, సంపూర్ణంగా, అధికంగా గ్రహించబడుతుందన్నారు. దీంతో వినియోగ సామర్థ్యం అత్యధికంగా ఉండి మొక్క వాతావరణ%శీ% (మృత్తిక భౌతిక, రసాయన ,జీవ వాతావరణం, మిత్ర కీటకాల ఎదుగుదల మరియు సంఖ్య) పై పెద్దగా చెడు ప్రభావం చూపించదని తెలిపారు. నత్రజని మొక్క వేళ్ళకు అందకుండా నేల ఎండుమిరప, పప్పు దినుసులు , ఇతర అన్ని పంటల పైన పిచికారి చేసుకోనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఆశాదీప్, రైతులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ ఎన్నికపై ఖండించిన లారీ ఓనర్లు

చిట్యాల జులై 14(సాక్ష్యం న్యూస్):
నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండల లారీ అసోసియేషన్ ఎన్నికను తప్పు దోవ బట్టి కొందరు తప్పుడు కమిటీలను వేసుకొని ప్రచారం చేసుకుంటున్నారని లారీ అసోసియేషన్ ఓనర్లు ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించి తెలియజేశారు. 2001 నుండి ఇప్పటివరకు లారీ అసోసియేషన్ ఎన్నిక పారదర్శకంగా జరుగుతూ ఉంటే కొందరు వ్యక్తులు దాన్ని తప్పుదోవ పట్టించి సొలోభాలకు అనుకూలంగా లారీ ఓనర్స్ మద్దతు లేకుండానే వారికి వారే కమిటీ





వేసుకొని ప్రచారం చేసుకోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 64 మంది లారీ ఓనర్స్ సభ్యులు ఉండగా 44 సభ్యుల ఆమోదించి గౌరవ అధ్యక్షుడిగా జమ్ముల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడిగా జగిని లింగం రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆవుల మల్లేష్ యాదవ్, కోశాధికారిగా గురుజ జంగయ్య గౌడ్ లాను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, సదరు లారీ ఓనర్ పాటి దివాకర్ రెడ్డి 15 మందిని మభ్యపెట్టి వారు అధ్యక్షుడిగా ప్రకటించుకొని ప్రచారం చేసుకోవడం సరైనది కాదని అన్నారు. దివాకర్ రెడ్డి ఎన్నిక సరైనది కాదు ఆ ఎన్నిక చెల్లదు అని తెలిపారు. నూతన కమిటీని పూర్తి స్థాయిలో ఎన్నుకొని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్లు ఆర్. జగన్, బొడ్డు యాదయ్య, శంకర్, మాధవరెడ్డి, అమరేందర్, శ్రీనివాస్, బక్కీర్, రాములు, ఆవుల నరసింహ, అజయ్ కుమార్, బొడ్డు శంకర్, పంతంగి శ్రీనివాస్, కుమార్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,జులై 14 (సాక్ష్యం న్యూస్ ) :
ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , ఇట్నీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి , హౌసింగ్ పీడీ గణపతి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 150 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 58, పిడి హౌసింగ్ 25, జి డబ్ల్యు ఎం సి 13 దరఖాస్తులు



రాగా, మిగతా శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 54 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిబిసిడిఓ పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహశీల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు సి ఈ ఓ మధుకర్ నాయక్ తో సమావేశం అయిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 14 (సాక్ష్యం న్యూస్)
సికింద్రాబాద్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యి నియోజకవర్గం లోని పలు సమస్యలపై చర్చించారు. ఈ నేపథ్యంలో పలు అంశాలను ఎమ్మెల్యే సీఈఓ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ప్రధానంగా మద్రి రాంరెడ్డి కాలనీలో వర్షాకాలం



నేపథ్యంలో ఎగువ ప్రాంతం నుండి వచ్చే వర్షపు నీటితో ముంపునకు గురవుతున్న తరుణంలో నాల విస్తరణ పనులు చేపట్టి ముంపు ప్రాంతాలకు విముక్తి కల్పించాలని అన్నారు. దోబీ ఘాట్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి కంటోన్మెంట్ నుండి లేఖ రాయడంపై జాప్యం చేయవద్దని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి చేసే అభివృద్ధి పనుల విషయంలో కంటోన్మెంట్ బోర్డు ఎన్ఓసి విధానాన్ని సడలించాలని కోరారు. తిరుమలగిరి చెరువు, బోయిన్ పల్లి చెరువుల సుందరీ కరణ పనులు వేగవంతం చేయడంతో పాటు పాలనాపరమైన అనుమతుల విషయంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. బొల్లారం కంటోన్మెంట్ ఆసుపత్రిలో వెటర్నరీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని సీఈవో ను కోరారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం వల్ల రాష్ట్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డు కు వచ్చే 303.62 కోట్ల రూపాయల నిధులకు ఎన్ ఓ సి మంజూరు చేయాలని కూడా సి ఇ ఒ ను కోరడం జరిగింది.

## మండల ప్రత్యేకాధికారులు వారి పరిధిలోని కె జి బి వి లు పాఠశాలలను సందర్శించాలి

**విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి**

**తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలి**

**భవిత కేంద్రాల మెటీరియల్ స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ జులై 14( సాక్ష్యం న్యూస్ ):
ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం వాతావరణం వేసవి లాగ ఉ న్నందున భవిత సెంటర్లో, కేజీబీవీ స్కూళ్లలో మంచినీటి ఎద్దడి లేకుండా




చూడాలని, మండల విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ సిబ్బందిని కోరారు. మండల ప్రత్యేక అధికారులు భవిత సెంటర్లలో వచ్చిన మెటీరియల్ ను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లో నంతకం చేయాలని చెప్పారు. అనంతరం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కాగా ఈ సోమవారం మొత్తం (138) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (82),జిల్లా అధికారులకు (56) వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వరరావు జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



## నూతన ఆవిష్కరణలకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు!

జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.:
శివంపేట మండల కేంద్రంలోని పీఎం శ్రీ మల్లించడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు దోహదపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించవచ్చునని అన్నారు కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి బుచ్చి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో రెండు సెంటర్లను ఏర్పాటు చేయగా ఈ కేంద్రంలో 12 పాఠశాలల సంబంధించిన 36 మంది ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు







జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే శాస్త్ర సాంకేతిక రంగాలవైపు ఇటీవలే జిల్లాలో 25 పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేయనైనది ప్రతి పాఠశాలకు 10 లక్షల రూపాయల విలువైన రోబోటిక్స్ తో పాటు అధునాతన ప్రయోగ పరికరాలను అందజేశారని అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ద్వారా సైన్స్,టెక్నాలజీ, గణితం మరియు తెలియజేశారు ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో విద్యార్థులచే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోర్స్ కోఆర్డినేటర్ బాలచంద్రం రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## ప్రయాణ ప్రాంగణంలోకి పోవాలంటే భయమేస్తుంది!

**సంబంధిత అధికారులు జర పట్టించుకోండి సారు!!**

సాక్ష్యం న్యూస్, శివంపేట.





శివంపేట మండల కేంద్రంలోని చెంది మరియు ఉసిరిక పల్లి ప్రయాణ ప్రాంగణం లో స్లాబ్ మరియు సజ్జ పిల్లర్ కూలిపోయి శిథిలావస్థలో ఉంది. ప్రజా ప్రతినిధులు అధికారులు ఉదాసీనత కారణంగా ఉసిరిక పల్లి చంది ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు వానొచ్చిన ఎండలు మండిన రోడ్లపైనే నిలబడాల్సిందే. కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నారు . చంటి పిల్లలు వృద్ధుల పరిస్థితి మరి దారుణం. సుమారు రెండు దశాబ్దాలు క్రితం లక్షల వ్యయంతో నిర్మించడం జరిగింది. శిథిలావస్థకు చేరిన తర్వాత ప్రయాణికులు వెళ్లిన దాకాలు లేవు . దీన్ని ప్రాంగణమంతా చెట్లు బాగా ఏపుగా పెరిగి ఒక అడవిలో దర్శనమిస్తుంది . ప్రయాణికులకు నీడ సౌకర్యం లేక అసౌకర్యానికి గురవుతున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆర్టీసీ ఉన్నత అధికారులు ఈ ప్రయాణ ప్రాంగణం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## బంగారు, వెండి పథకాలు సాధించిన కివి పబ్లిక్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు.

వరంగల్ ప్రతినిధి
జులై 14 ( సాక్ష్యం న్యూస్ ):
వరంగల్ అండర్ రైల్వే గేట్ కివీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వాకో కిక్ బాక్సింగ్ లో బంగారు మరియు వెండి పతకాలు సాధించారు. ఈ నెల మహబూబ్ నగర్ జిల్లా పసుల కిష్టారెడ్డి ఫంక్షన్ హాల్ లో వాకో కిక్ బాక్సింగ్ వారు నిర్వహించిన, రాష్ట్ర స్థాయి వాకో కిక్ బాక్సింగ్ (కాడెట్స్ మరియు జూనియర్స్) చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహించడం జరిగింది, ఈ పోటీలకు గాను 25 జిల్లాల నుండి 800 విద్యార్థిని విద్యార్థులు హాజరు అయినారు, ఇందులో వరంగల్ జిల్లా కరీమాబాద్ లోని కివి పబ్లిక్ హైస్కూల్, విద్యార్థిని విద్యార్థులకు పాయింట్ ఫైట్ %ు% కలస్ విభాగంలో బంగారు %ు% వెండి పథకాలు సాధించడం జరిగినది.పథకాలు సాధించిన వారిలో యస్. సాత్విక్ బంగారు పథకం జె. లలిత్ వెండి పథకం సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థుల ను కివి పబ్లిక్ హైస్కూల్, ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ. రణదీప్, జి.వైష్ణవి లు





వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, అభినందించారు

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### టీబీ పై అవగాహన సదస్సు

చిట్యాల జూలై 14(సాక్ష్యం)

చిట్యాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు మండల స్థాయి అధికారులతో సీజన్ వ్యాదుల పైన టీబి ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్యనరేష్,డా నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ టి బి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి ఆశా



కార్యకర్తలు గాని ఆరోగ్య కార్యకర్తలు గాని తెలియజేసినట్లయితే వారి కళ్ళముందే నమూనాలను పరీక్ష చేసి పాజిటివ్ వచ్చినట్లయితే వైద్యం చేయిస్తారని తెలిపారు వ్యాధుల గురించి కీటక జనత వ్యాధులు దోమల వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు పాటిస్తే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా లాంటి వ్యాధులు రాకుండా ఉంటుందని తెలిపారు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి డిపార్టుమెంటు సమన్వయంతో పనిచేసే సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ,ఏ సి డి పి ఓ వెంకటమ్మ, ఎంఈఓ సైదా నాయక్, మున్సిపల్ మేనేజర్ నుజహత ఫాతిమా, సానిటరీ సూపర్వైజర్ శ్రవణ్, ఎపిఎం శ్రీలత, ఏపీఓ శ్రీలత,ఎపిఎం డిఆర్డిఏ కె పద్మ,జై రేణుక, సూపర్వైజర్ వెంకటమ్మ,ఆరోగ్య కార్యకర్తలు భాగ్యలక్ష్మి,సరళ,పుష్ప,స్వరాజ్యం, ధనలక్ష్మి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీ.సీలకు సమన్యాయం జరిగినప్పుడే గౌరీ శంకర్ రాసిన బహుజనగణమన" దీర్ఘ కవిత కు న్యాయం

### బీసీల ప్రపంచాన్ని బీ.సీ.లే నిర్మించు కోవాలి

### నూర్ భాష సంఘం కోదాడ ఆధ్వర్యంలో ఘనంగా పుస్తక ఆవిష్కరణ..

కోదాడ జులై 14 (సాక్ష్యం)

బీసీల ప్రపంచాన్ని బీ.సీ.లే నిర్మించుకోవాలని కోదాడ పట్టణ ప్రముఖ న్యాయవాది షేక్. రహీం అన్నారు. సోమ వారం కోదాడ పట్టణం లోని"శ్రీ విజన్ కంటి ఆసుపత్రి" ఆవరణలో నూర్ భాష సంఘం కోదాడ అధ్వర్యంలో ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్ రచించిన



బహుజనగణమన" దీర్ఘ కవిత పుస్తకావిష్కరణ చేసి మాట్లాడారు. బహు జనులందరు కలిసికట్టుగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని, ఐక్యంగా కలిసి కట్టుగా ముందుకు నడవాలని పిలుపు నిచ్చారు.హిందీ ఉపాధ్యాయుడు షేక్ . పీర్ సాహెబ్ మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, సామాజిక, న్యాయ రంగాలలో బీ.సీలకు సమన్యాయం దక్కినప్పుడే గౌరీ శంకర్ రాసిన బహుజనగణ మనకు న్యాయం చేకూరుతుందన్నారు. బడుగులకు రాజ్యాధికారం రావాలని గౌరీ శంకర్ ఆర్ధతతో కవిత్వం రాశారని ఆయన అన్నారు. తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.రేణువులన్నీ ఇసుక తుఫాన్ అయి దూకాలని, దార పోగులన్నీ మోకులై చుట్టేయాలని అలాంటి చైతన్యం బహుజనుల్లో రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజన్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు షేక్. మదీనా మీరా, షేక్ దాదావలి, షేక్ అహమ్మద్ అలీ, షేక్ సాదిక్ మొదలగువారు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం

### బంగారం,వెండి,నగదు అపహరణ

చిట్యాల జులై 14 ( సాక్ష్యం)

చిట్యాల పట్టణంలో పట్టపగలు తాళం వేసిన ఇంట్లో బంగారం, వెండి,నగదు అపర అపహరించుకపోయినా సంఘటన చోటుచేసుకుంది సంఘటనకు సంబంధించి కాలనీవాసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం పానుగోడు కు చెందిన బత్తిని మహేష్ వెలిమినేడు శివారులోని ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ చిట్యాల లోని విద్యానగర్ కాలనీలో కిరాయికి నివాసం ఉంటున్నాడు సోమవారం ఆయన డ్యూటీకి వెళ్లడంతో అతని భార్య మధ్యాహ్నం సమయంలో ఇంటికి తాళం వేసి కుట్టు మిషన్ నేర్చుకోవడానికి వెళ్ళింది తిరిగి వచ్చి ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా తాళం తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి చూడగా అందులో ఉన్న రెండున్నర తులాల విలువచేసే రెండు బంగారు చైన్లు రింగులు వెండి వస్తువులతో పాటు కొద్దిగా నగదు దొంగలు అపహరించకపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటనకి చేరుకొని విచారించారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 14 (సాక్ష్యం న్యూస్): గ్రీవెన్స్ లో దరఖాస్తులు సమర్పించిన ప్రజల యొక్క వినతులను అధికారులు





పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ప్రజలనుండి వినతులను స్వీకరించారు. పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శైలజ ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పొందిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుటకు స్థలం సరిపోక పోవడం వలన తన పేరు మీద ఉన్న వేరే స్థలంలో అట్టి సాంక్షన్ ఇప్పించగలరని కోరారు. గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి దూర ప్రాంతాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున, అట్టి విద్యార్థుల కోసం సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వారు కోరారు. బయ్యారం మండలం కోతగూడెం గ్రామానికి చెందిన బానోత్ రాములు తనకు బ్యాంకు వారు రుణమాఫీ చేయలేదని, అదే విధంగా బ్యాంకు లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగా పై అధికారుల నుండి లెటర్ కావాలని అడుగుతున్నారని, దయచేసి బ్యాంకు వారికి లెటర్ ఇప్పించి లోను ఇప్పించగలరని కోరారు. గూడూరు మండలం సీతానాగారం గ్రామం భూక్య ధర్మ తండాకు చెందిన దారావత్ రాజీ భర్త తేజ్యా తన భర్త ఆక్సిడెంట్ లో చనిపోయాడని, రేషన్ కార్డులో నా పేరు వేరే వారి కార్డుపై తప్పుగా చేర్చినందున ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని, దయతో తనకు రేషన్ కార్డులోని తప్పును సరిచేసి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరారు. మహబూబాబాద్ జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జంపాల చక్రధర్, ప్రెస్ రిజిస్ట్రేషన్, ఆర్.ఎన్.ఐ అనుమతులు లేకుండా ఇస్తాను రీతిగా వార్తలు రాస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న పత్రికలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి (189) దరఖాస్తులను సంబందిత శాఖ అధికారులకు చర్యలకై ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్.పి.సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, ఇంచార్జి సి.పి.ఓ అశోక్, ఏ.డి.సర్వే ల్యా%శ్%డ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.డి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఎల్.డి.ఎం యాదగిరి, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, ఇంచార్జి డి.డబ్ల్యూఓ శిరీష, ఎంప్లాయి మెంట్ అధికారి రజిత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, వివిధ మండలాల తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు, మరిపెడ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రవి రాథోడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి , జూలై.14 (సాక్ష్యం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ తొర్రూర్ పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుప్రీత, గణేశ్ డయాగ్నొస్టిక్ సెంటర్, నిర్మల హాస్పిటల్, పద్మావతి హాస్పిటల్ మొదలగు ఆసుపత్రులను తనిఖీ చేసి రికార్డు ల నిర్వహణ సరిగా లేని ఆసుపత్రుల పైన అసహనం వ్యక్తం చేస్తూ అట్టి ఆసుపత్రులకు నోటీసులు జారీ చేస్తామని ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచేయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో సూచికల బోర్డు లను ఏర్పాటు చేయాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే





అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరిపెడ బంగ్లాలోని మంద వెంకన్న నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగుల కు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, ఆంటీ బయాటికులు, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ చికిత్స చేస్తుండగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అసహనం వ్యక్తం చేస్తూ మంద వెంకన్న నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రథమ చికిత్స కేంద్ర నిర్వాహకులు కేవలము ప్రథమ చికిత్స ను మాత్రమే చేయాలని, యాంటీ బయాటిక్ ఇంజెక్షన్లు, మాత్రలు ఇవ్వరాదని, ఐ వి ఫ్లూయిడ్స్ పెట్టరాదని, పేరు ముందు డాక్టర్ అని రాసుకో రాదని, అర్హత కి మించి వైద్యం చేయరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ సిహెచ్ఓ విధ్యాసాగర్ డిప్యూటీ పారామేడికల్ ఆధికారి వనాకర్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధిలో మానవ వనరులే కీలకమైనవి

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో అర్థశాస్త్ర విభాగము,



సామాజిక శాస్త్ర విభాగాలు మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ తెలిపినారు.

ఆధునిక కాలంలో మానవ వనరుల కంటే మానవ వనరుల నైపుణ్యాలే ప్రధానమైనవి అని, అత్యంత నైపుణ్యాలు కలిగిన జనాభా ఉన్న దేశాలు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రిన్సిపల్ తెలిపినారు. జనాభా పెరుగుదల ఏ దేశానికి శాపము కాదని, పెరిగే జనాభాను సరియైన విధంగా ఉపయోగించుకుంటూ ఆ జనాభాలో నైపుణ్యాలను పెంపొందించడానికి విద్య ద్వారా ప్రయత్నాలు చేస్తే ఆదేశాలు త్వరితంగా ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. తక్కువ జనాభా ఉన్న, ఎక్కువ జనాభా ఉన్న ప్రాధాన్య ప్రాధాన్యము కాదని ,ఆ జనాభా ఉత్పత్తి కార్యకలాపాలలో ఏ విధంగా పాల్గొంటున్నదనే ప్రధానమైనదని అధ్యాపకులు తమ ప్రసంగాలలో తెలిపినారు. ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా బడ్జెట్ కేటాయింపుల్లో దానికి ఎక్కువ కేటాయింపులు చేసే జనాభాలో నైపుణ్యాలను పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలను రూపొందించి అమలుపరిస్తే ఆర్థిక అభివృద్ధి త్వరితంగా జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ అనురాధ, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ జోష్ణ, చరిత్ర డాక్టర్ వాణి, ఇతర అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, దేవేందర్ ఎన్ఎస్ఎస్ అధికారులు సదయకుమార్ ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ నిర్వాహకులు అహ్మద్, మరియు అబ్దుల్ రౌఫ్ ని శాలువాతో సన్మానం చేసిన నారాయణఖేడ్ సభ్యులు

నారాయణఖేడ్ జులై 14( సాక్ష్యం న్యూస్ )

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో ఈ రోజు నోవా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ శివాజీ చౌక్ వద్ద ప్రారంభమైంది ఇందులో భాగం గా నారాయణఖేడ్ టీ వై జె ఎఫ్ సభ్యులు కలిసి హాస్పిటల్ నిర్వాహకులు అహ్మద్ మరియు అబ్దుల్ రౌఫ్ ని అభినందనలు



తెలిపారు ఇందులో భాగంగా అబ్దుల్ రాహు మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్ సుదర్శన్ వెద్దేమని ఎం.బి.బి.ఎస్, ఎం.ఎస్ ఆర్థోపెటిక్ అన్ని వెళ్లలో అందుబాటులో ఉంటారన్నారు. ప్రత్యక ఎముకల చికిత్సతో పాటు మోకాళ్ళ నొప్పులకు పి.ఆర్.పి ఇంజక్షన్ చేయబడును, అపెండెక్స్, హర్నియా, హిస్టరెక్టమి, హైడ్రోసిల్, కాలిన గాయాలు, పాము కాటుకి మరియు విషం తాగిన వారికి చికిత్స, ఎముకల వైద్య సేవలు నడుమునొప్పి, మెడ నొప్పి, సయాటికా, కీళ్లనొప్పులు, మడిమ నొప్పి, కండరాల నొప్పులు, కీళ్లవాతం, విరిగిన ఎముకలకు ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలతో పాటు పక్క రాష్ట్రాలయిన కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ స్టేట్ సెక్రటరీ షేక్ ఫయాజ్, నారాయణఖేడ్ నియోజకవర్గ (టి వై జె ఎఫ్) ప్రెసిడెంట్ ఎం డి ఇబ్రహీం ఖాన్, నారాయణఖేడ్ నియోజకవర్గ ( డి వై జె ఎఫ్ ) కార్యదర్శి. హబీబ్ అబ్దుల్లా, ఇతరలు పాల్గున్నారు.

## కామ్రేడ్ మల్లయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

ఖానాపురం జులై14 (సాక్ష్యం న్యూస్ ) :

ఖానాపురం మండలం దబ్బీర్ పేట గ్రామానికి చెందిన ఎంసిపిఐ (యు) సీనియర్ నాయకుడు , ఓంకార్ సహచరుడు మాజీ సర్పంచ్ ఆకారపు మల్లయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ మరణించారు .ఈ వార్త తెలిసిన వెంటనే ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాధగోని రవి ,జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న ,



ఖానాపురం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి ,ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ దబ్బీర్ పేట గ్రామానికి చేరుకొని మల్లయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ కామ్రేడ్ ఆకారపు మల్లయ్య నీతి నిజాయితీగా విలువల కోసం పనిచేశారని , దబ్బీర్ పేట గ్రామ సర్పంచ్ గా ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించారన్నారు. ఏనాడు అవినీతి , లంచగొండితనం వైపు చూడలేదని నిస్వార్థంగా బ్రతికిన కమ్యూనిస్టు అని కొనియాడారు .తన వృత్తి పని చేసుకుంటూ సాదాసీదాగా ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాడన్నారు .ఆయన మరణం పీడిత ప్రజలకు తీరని లోటని వారి త్యాగాల బాటలో కొనసాగుతామని అన్నారు .ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## నర్సంపేటలో గీతాంజలి హై స్కూల్ విద్యార్థుల గ్రీన్ ర్యాలీ

నర్సంపేట జులై14( సాక్ష్యం న్యూస్ ) :

గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు "మొక్కలు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి" అనే నినాదంతో నర్సంపేటలో అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు చౌరస్తా వరకు గ్రీన్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని దానిని నివారించే మార్గాలను అన్వేషించాలని తెలిపారు. పర్యావరణ కాలుష్యం పెరిగి భవిష్యత్తులో మనం పీల్చే గాలిని కూడా కొనుక్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు. ఈ పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలంటే చెట్లు నాటడం ఒకటే సరైన మార్గమని అన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ పుట్టినరోజున తప్పకుండా ఒక మొక్కను నాటి దానిని పర్యవేక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పవన్ , పూర్ణచందర్ , రాజు, రాధా , వీరన్న ,అజయ్ , మహేష్ ,సోనీ, శంకర్ , మహేందర్ , హుస్సేన్ , కృష్ణ , విద్యార్థులు పాల్గొన్నారు.



## చంద్రబాబు వయసుపై పేర్ని వ్యాఖ్యల దుమారం

### తీవ్ర అసహనంలో వైకాపా నేతలు
### రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నవి
### కుట్రలు చేసే కు సంస్కృతి వారిది
### మాజీమంత్రి యనమల రామకృష్ణుడు విమర్శలు

అమరావతి,జూలై14(సాక్ష్యం): సీఎం చంద్రబాబునాయుడపై పై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యల వెనుక కుట్ర ఉందని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఆరోపించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం తాను అధికారంలోకి రాలేనని జగన్ ఆందోళనగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి , వైసీపీ నేతల వ్యాఖ్యలపై యనమల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వయస్సు 76 సంవత్సరాలు అని.. ఆయన ఎన్ని రోజులు బతుకుతారని.. ఎన్ని రోజులు సీఎంగా కొనసాగుతారంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై యనమల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో జగన్, వైసీపీ నేతలు తీవ్ర అసహనంలో ఉన్నారని తెలస్తోందని అన్నారు. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు చంద్రబాబు లేదా టీడీపీ నేతలపై వైసీపీ శ్రేణులు దాడులకు ప్రయత్నించే అవకాశం అనుమానం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలలో జగన్ క్రూర రాజకీయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అధికారం కోసం వైఎస్ కూడా తన హయాంలో హైదరాబాద్ పాతబస్తీలో కల్లోలం సృష్టించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతలు పీవీ నరసింహారావు, నేదురుమల్లి, విజయభాస్కర్ రెడ్డి వంటి వారిని వైఎస్ రాజకీయ వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. వైఎస్, జగన్ రాజకీయాల కోసం, అధికార పీఠం కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. తనపై ఉన్న 11 క్రిమినల్ కేసులతో జైలులో ఉన్న సమయంలో సహాయం చేసిన తల్లి విజయమ్మ, సోదరి షర్మిలను కూడా జగన్ రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తల్లి, చెల్లిని కూడా రాజకీయంగా తొలగించాలన్న కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ జైలులో ఉన్న సమయంలో అతని కోసం కష్టపడినప్పటికీ వారికి వ్యతిరేకంగా తన స్వప్రయోజనాల కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని యనమల రామకృష్ణుడు దుయ్యబట్టారు. వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషమైనవి, నేరపూరితమైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ.. అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోందని యనమల మండిపడ్డారు.

## అంతర్జాతీయప్రమాణాలతో విశాఖ పోర్ట్ : కేంద్రమంత్రి

విశాఖపట్నం,జులై14(సాక్ష్యం): ప్రపంచంలోని 20 అద్భుత నౌకాశ్రయాలలో విశాఖపట్నం పోర్ట్ ఒకటని కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్ చెప్పారు. విశాఖకు వచ్చిన ఆయన సోమవారం 320 కోట్ల రూపాయలతో చేసిన పోర్ట్ ఆధునీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర మంత్రి బిమ్స్ టెక్ పేరుతో మ్యారి టైం కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సదస్సులో అంతర్జాతీయ వాటర్ వేస్, మారి-టైమ్ ట్రేడ్ కి సంబంధించి అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ సందర్భంలో మారి -టైం ట్రాన్స్ పోర్ట్ అగ్రిమెంట్ జరిగింది. ఈ కాంక్లేవ్ కు ఆరు దేశాల నుండి 26 మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గురించి చర్చించారు.

## అటవీశాఖలో ఖాళీల భర్తీకి సర్వీస్ కమిషన్ నిర్ణయం

అమరావతి,జులై14(సాక్ష్యం): రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్ చెప్పింది. అటవీ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి సోమవారం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ శాఖలో జనరల్, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 691 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. జులై 16 నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చని వివరించింది. ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీ ఆఖరు అని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయని పేర్కొంది.

## ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె

### సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్

గుంటూరు,జూలై14(సాక్ష్యం): ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుభూతి మాటలతో గందరగోళపరుస్తుందని వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమా మహేశ్వర రావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం మంగళగిరి కార్పొరేషన్ ఎదుట గల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి అనేక పర్యాయములు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. సమ్మె ప్రారంభించగానే పరిష్కరిస్తామని మాటలు చెప్పడం కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల అధికారులు ఇంజనీరింగ్ కార్మికులను బెదిరిస్తున్నారని, బెదిరిస్తే బెదిరిపోయే కార్మికులు కాదని ఆయన అన్నారు. బెదిరింపులు ఆపేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వ హయాంలో అనేకసార్లు శాంతియుతంగా నిరసనలు తెలియజేసి, ధర్నాల రూపంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. నెలకు 13 వేల రూపాయలతో ఎలా జీవనం కొనసాగిస్తారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ ఇంజనీరింగ్ కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరిలో కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లే కార్డులు పట్టు-కొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంగళగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, మిద్ది సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదుగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుకొని అక్కడనుండి మరల కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కాగా ర్యాలీని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంఎ÷-లాయిస్ యూనియన్ ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కే సాంబశివరావు, ఎస్ నాగరాజు, పి రాము, కేదార్నాథ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య ఘర్షణలో ఒకరు మృతి

విజయనగరం,జులై14(సాక్ష్యం): విజయనగరం జిల్లా బొబ్బిలిలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ గొడవలో ఓ విద్యార్థి మృతిచెందాడు. పట్టణంలోని ఓ ప్రైవేటు- పాఠశాలలో ఈ ఘటన చోటు-చేసుకుంది. సహ విద్యార్థి దాడి చేయడంతో 9వ తరగతి విద్యార్థి సుందరాడ కార్తీక్ కిందపడిపోయాడు. దీంతో అక్కడున్నవారు ఆ విద్యార్థిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతిరాజు

### కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
### ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
### ముగిసిన గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

న్యూఢిల్లీ,జూలై14(సాక్ష్యం): రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్,




చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరఫున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం.

ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

# మద్యం నాణ్యతలో రాజీ పడొద్దు

### బ్రాండెడ్ మద్యాన్నే సరఫరా చేయాలి
### అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి,జులై14(సాక్ష్యం): అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలను నిలిపివేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఆబ్కారీశాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే రాష్ట్రంలో జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్, నాటు- సారా విక్రయాలు జరగకూడదని స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన మద్యం విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొత్త విధానంతో మద్యం అక్రమాలకు చెక్ పెట్టడం వల్ల ప్రభుత్వ ఆదాయం పెరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్ల విక్రయాలు రాష్ట్రంలో



జరిగాయని, దీంతో ప్రజల ఆరోగ్యం పాడైందని చంద్రబాబు అన్నారు. 2014-19 మధ్య అమలైన మద్యం పాలసీ, గత ప్రభుత్వ హయాంలో అమలైన మద్యం పాలసీ విధానంపై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందు ఉంచాలని సీఎం అధికారులకు దిశానిర్దేశర చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న మద్యం పాలసీతో రెవెన్యూ పెరిగిందన్నారు.

నూతన మద్యం పాలసీ అమలు తర్వాత గతంతో పోలిస్తే కనీసం రూ.10 నుంచి రూ. 100 వరకు ధరలు తగ్గినట్టు- అధికారులు సీఎంకు వివరించారు. మద్యం ద్వారా దోపిడీ ఉండకూడదనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రతి నెలా కొనుగోలుదారులపై రూ.116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు.

తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న 30 ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. పర్మిట్ రూమ్‌లను అనుమతించే అంశంపై కమిటీ- అధ్యయనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆబ్కారీ శాఖలో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్(ఏఐ) లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. డిస్టిలరీల నుంచి బేవరేజెస్ కార్పొరేషన్, దుకాణాల వరకు వాహనాల కదలికలపై రియల్ -టైమ్‌లో ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు- చేసుకోవాలన్నారు. జీపీఎస్ పరికరాల ద్వారా మానిటర్ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# మామిడికాయల లారీ బోల్తా


### తొమ్మిది మంది దుర్మరణం
### ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

అన్నమయ్య జిల్లా,జూలై14(సాక్ష్యం):
అన్నమయ్య జిల్లాలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ బోల్తా పడి తొమ్మిది మంది మృతిచెందారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లాలోని రెడ్డిపల్లె చెరువుకట్టపై చోటుచేసుకుంది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి చెరవుకట్టపై బోల్తా పడింది. లారీ బోల్తా పడటంతో 10 మంది కూలీలకు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో వైద్యులు వారి పరిస్థితిని సమీక్షించి చికిత్స అందిస్తున్నారు. తొమ్మిదిమంది మృతుల్లో ఐదుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మృతులు సబ్బరత్న(45), చిట్టె-(25), గజ్జల లక్ష్మీదేవి (36), రాధ (39), వెంకట సుబ్బ(37) గజ్జల రమ(42), మణిచం(38), గజ్జల దగ్గ(32), గజ్జల శీను(33) గుర్తించారు. మృతులు రైల్వేకోడూరు మండలం సెట్టిగుంట వాసులుగా గుర్తించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతం మొత్తం విషాదకరంగా మారింది. సమాచారం అందగానే ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డి చెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు- చేసుకుందని అధికారులు సీఎంచంద్రబాబుకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## పదవుల కోసం ఎప్పడూ వెంపర్లాడలేదు

### వచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహించా
### గవర్నర్‌గా సిఫార్సు చేయడంపై బాబుకు థ్యాంక్స్
### కేంద్రమాజీమంత్రి అశోక్ గజపతి రాజు

విజయనగరం,జులై14(సాక్ష్యం): తానెప్పుడూ పదవుల కోసం వెంపర్లాడలేదని తెదేపా సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. అయితే ఏ పదవి తీసుకున్నా బాధ్యతగా పనిచేశానని అన్నారు. గవర్నర్‌గా తన



పేరును సిఫార్సు చేసిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గోవా గవర్నర్‌గా నియమితులైనట్లు వార్తల నేపథ్యంలో ఆయన స్పందించారు. అవకాశాల కోసం తానెప్పుడూ పరుగెత్తలేదని అశోక్ గజపతిరాజు అన్నారు. అవకాశాలు వచ్చిప్పుడు బాధ్యతగా స్వీకరించానని చెప్పారు. గవర్నర్‌గా తన పేరును సీఎం చంద్రబాబు సిఫార్సు చేయడం ఆనందంగా ఉందన్నారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియామకంతో తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత నాపై ఉంది. ఓటమితో నిరుత్సాహ పడనక్కర్లేదు.. దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత ఉన్నతంగా ముందుకు వెళ్లొచ్చు. గోవా అంటే ప్రియ మిత్రుడు మనోహర్ పారికర్ గుర్తొస్తారు. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో అమ్మాయిలకూ చదివే అవకాశం కల్పించాలని ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు కోరాను. దేశానికి సేవ చేసే అవకాశం మరోసారి లభించడం ఆనందంగా ఉందని అన్నారు. అభినందనలు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని అశోక్ గజపతిరాజు అన్నారు. తను ఏ పదవి చేపట్టినా బాధ్యతాయుతంగా,నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు.

# పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

### రాష్ట్రం కోసం కష్టపడుతున్న బాబును కించపరుస్తారా
### రాష్ట్రాన్ని గంజాయినుంచి విముక్తం చేస్తున్నం
### అరకు కాఫీకి అంతర్ఆజతీయ ఖ్యాతికి కృషి
### మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత వెల్లడి

అమరావతి,జూలై14(సాక్ష్యం): ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఘాటుగా స్పందించారు. రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి రోజూ 18 గంటలు కష్టపడుతున్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదని హితవుపలికారు. ఇకపోతే గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి అనిత సచివలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. గతంలో అరకు, పాడేరు ప్రాంతాలు గంజాయి హబ్‌గా ఉండేవని.. ప్రస్తుతం అరకు అంటే కాఫీ గుర్తొచ్చేవిధంగా మార్చివేసినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అరకును కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు- చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి మార్పును తీసుకొచ్చాయని వివరించారు. పార్లమెంట్ వంటి ఉన్నత స్థానాల్లోనూ అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగినట్లు వెల్లడించారు.



సీఎం చంద్రబాబు ఈగల్ పేరును సూచించారు. ఈగల్ టీ-మ్ సభ్యులు సమర్థంగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా టీ-మ్‌లు ఏర్పాటు- చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపాం అని హోంమంత్రి అనిత వివరించారు. ఈగల్ స్థాపించినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్ , విజయవాడ, రాజమండ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు. క్యాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్ల వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు. ప్రిస్కిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోలు గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## బహుజనగణమన పుస్తక ఆవిష్కరణ



**కోదాడ జులై 14 (సాక్ష్యం)** కోదాడలోని పెన్షనర్స్ భవనంలో సోమవారం కోదాడ రచయితల సంఘం,రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కోదాడ వాసి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు, కవి జూలూరు గౌరీ శంకర్ రాసిన దీర్ఘ కవిత "బహుజన గణ మన" పుస్తక ఆవిష్కరణ జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, కవి, విమర్శకులు బెల్లంకొండ ప్రసేన్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూబీసీల కవితాత్మక తాత్విక నినాదమే బహుజన గణ మన అని, అందరూ ఏకం కావాలనీ గౌరీ శంకర్ దీర్ఘ కవిత ద్వారా పిలుపు నిచ్చారన్నారు. కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య, తెలుగు లెక్చరర్,కవి వేముల వెంకటేశ్వర్లు, సరికొండ నరసింహరాజు, పందిరి రఘు, వరప్రసాద్,గడ్డం నర్సయ్య, బి. ఆర్. కె.మూర్తి, వేముల కోటయ్య, ఏ. వీరబాబు, నరసయ్య, పొట్ట జగన్నాథం, బిక్షం, సిరంగి నరసింహారావు పాల్గొన్నారు.

## ఎన్ రామచంద్రరావుకు ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు





**చిట్యాల జూలై 14(సాక్ష్యం)** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అధ్యక్ష పదవి స్వీకరించాక తొలిసారిగా నల్గొండ జిల్లా పర్యటన విచ్చేస్తున్న సందర్భంగా మార్గమధ్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య,పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం మహనీయుల విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాస శ్రీనివాస్,కన్నెబోయిన మహాలింగం,రుద్రవరం లింగస్వామి,కూరెళ్ళ శీను,బొడిగ అశోక్,పల్లె వెంకన్న,కందాటి చంద్రారెడ్డి,గంజి గోవర్ధన్,పీక వెంకన్న,నాయకుల కార్యకర్తలు తదితర్లు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు సందర్భంగా అన్నదానం



**కోదాడ జులై 14 (సాక్ష్యం** ఆకుపాముల వాస్తవ్యులు చల్లా ఏడుకొండలు సుజాత ల కుమార్తె చల్లా అనిత జన్మదిన వేడుకలు సందర్భంగా ముకుందాపురం గ్రామంలో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో సోమవారం మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిరాహాకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఇంచార్జ్ జ్యోతి, ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీ ఈ వో సేకు శ్రీనివాస్ రావు , అనిత బ్రదర్స్ చల్లా గణేష్, వాసు మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసిన చల్లా అనితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ప్లేస్మెంట్ సెల్, టీఎస్ కేసి మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో శ్రీ చైతన్య ఇన్స్టిట్యూషన్ కు నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం అయిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ తెలిపినారు. శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ వారు నిర్వహించిన జాబ్ మేళాకు వారి విద్యాసంస్థలలో పని చేయడానికి 40 మందికి పైగా అభ్యర్థుల హాజరైనారని అందులో సమర్థతను కనబరిచిన 20 మందికి పైగా అభ్యర్థులు వేరువేరు ప్రదేశాలలోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూషన్స్ లో పనిచేయడానికి ఎంపిక కాబడినారని చైతన్య కళాశాల విద్యాసంస్థల ప్రిన్సిపల్ బి .పాండురంగం తెలిపినారు. తమ కళాశాలలో వివిధ సంస్థలలో ఉపాధిని కల్పించడానికి ఎటువంటి జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని ఇందులో కళాశాలలో చదివిన వారితో పాటు బయటి వారికి కూడా అవకాశాలను కల్పించడానికి కళాశాల ప్లేస్మెంట్ సెల్ మరియు టీఎస్ కేసి కృషి చేస్తున్నదని ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రత్న ప్రభాకర్ తెలిపినారు. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ ,డాక్టర్ సదయకుమార్, అధ్యాపకులు డాక్టర్ సుచిత్ర సింగ్, టి. ఎస్. కే. సి. మెంటర్ రమణ రావు చైతన్య విద్యాసంస్థల అకాడమిక్ డీన్ కే. రాము, వెంకట శివ, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: మంత్రి శ్రీధర్ బాబు




**సికింద్రాబాద్, సాక్ష్యం జులై 14...** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మాజీ సైనికులు, ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవం పోస్టర్ ను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా కలిసి రావాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు ఒకటి నుండి 15 వరకు గ్రేటర్ హైదరాబాద్ 150 డివిజన్ లలో 50వేల మంది మాజీ సైనికులు పాల్గొని 79 వేల మొక్కలు నాటుతున్నట్లు మాజీ సైనికుల తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి తెలిపారు. వన మహోత్సవంలో భాగస్వాములైతున్న మాజీ సైనికులను మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా అభినందించారు.

## ఎమ్మెల్యేను కలిసిన దీన్ దయాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**బోయిన్పల్లి జూలై 14 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని బోయిన్పల్లి క్యాంపు కార్యాలయంలో నేరేడ్మెట్ వెస్ట్ దీన్ దయాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మర్యాదపూర్వకంగా కలిసి కాలనీకి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సిసి రోడ్లు వేయించాలని, భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సాధ్యమైనంత తొందరగా సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేశారు. ఎమ్మెల్యే ను కలిసిన కాలనీవాసులు రవీందర్, ఆనంద్ రావు, యోగయ్య, బసవ రెడ్డి, తరుణ్, కరీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా నేనున్నానంటూ తోడుగా

– మెదక్ ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ రైతుల పట్ల తనకున్న చిత్తశుద్ధి మరోసారి నిరూపించుకున్నారు



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 14 జులై** తన వరుస పర్యటనలతో మెదక్ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూనే వాటి పరిష్కారాలు సైతం వేగంగా చూపుతున్నారు.దీనిలో భాగంగా వివిధ మండలాలకు చెందిన రైతులు తమ పొలాలు నీరు లేక వెలవెలబోతున్నాయని వర్షాలు వెనకడుగు వేయటంతో రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలుపగా, వెంటనే స్పందించి ఎంఎల్ఏ రోహిత్ ఇరిగేషన్ %జజు% మరియు %జుచీజ% అంజద్ హుస్సేన్ గారితో మాట్లాడి సింగూరు నుండి ఘనపూర్ ఆయకట్టుకు 0.5 టిఎంసి ల నీటిని విడుదల చేయాలని కొరటం జరిగింది.దీనికి స్పందించిన అధికార యంత్రాంగం నీటి లభ్యత ఆధారంగా తగు నీటిని విడుదల చేసి రైతుల పంటల రక్షణకు సహకరిస్తామని తెలపటం జరిగింది..

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చు
– మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి
– జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 14 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చున్నారు.వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని,ఆరోగ్యం కాపాడుకోవడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి తరణి, సూపర్వైజర్లు కృష్ణ,సుదర్శన్,శ్రీరామ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత, ఏఎన్ఎంలు చంద్రకళ, విజయ,జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర,ఆశాలు మాధవి,పార్వతి,గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ చైర్మన్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 14 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు గుండెపోటుతో నిన్న రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. తెలంగాణ ఉద్యమంలో హనుమంతు చేసిన పోరాటాలు జిల్లా సాధించడంలో చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ హరి సింగ్, పట్టణ నాయకులు మహిళలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి ఎంపీడీవో రామలింగంకు వినతిపత్రం అందచేసిన శరత్ కుమార్



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా.మునిపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పూర్తి వివరాలనులబ్ధి దారుల పేర్లు ,మొదలైన వివరాలు ఆర్.టి.ఐ చట్టం-2005 ప్రకారం వివరాలు అందించాలని కోరుతూ మునిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రామలింగం గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ డాక్టర్ సుల్తాన్ మరియు విద్యార్థుల రాజకీయ పార్టీ సంగారెడ్డి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే శరత్ కుమార్ మాట్లాడుతూ అసలైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని,ఇళ్ల కేటాయింపులు పారదర్శకంగా ఉండాలని ,ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని కోరారు.బి ఆర్ ఎస్ మైనార్టీ నాయకులు సోషల్ జస్టిస్ డియర్ సుల్తాన్ చంద్రశేఖర్విద్యార్థి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కత్రం నిర్మల మృతి బాధాకరం

నివాళులర్పించిన ఎర్నేని

**కోదాడ జులై 14 (సాక్ష్యం)** కత్రం నిర్మల మృతి బాధాకరమని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం అనంతగిరి



మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కత్రం నారాయణరెడ్డి కోదాడ పబ్లిక్ క్లబ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి పబ్లిక్ క్లబ్ ను అభివృద్ధి చేయటంలో కృషి చేశారని కొనియాడారు. నారాయణరెడ్డి భార్య కత్రం నిర్మల మృతి చెందడం పట్ల ఎర్నేని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.వారి వెంట కొనతం శ్రీనివాస్ రెడ్డి, సుంకరి నాగయ్య, రావెల్ల కృష్ణారావు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**చిట్యాల జూలై 14(సాక్ష్యం)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో జంగా లక్ష్మారెడ్డి (43) విద్యుత్ శాఖతో మరణించడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం ఇరిగేపల్లి గ్రామానికి చెందిన మృతుడు రాంకీ ఎస్టేట్స్ నందు సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం నాడు మృతుడు వెలిమినేడులో కిరాయికి ఉండే ఇంట్లో దుస్తులు ఆరేసే సమయంలో జే వైర్ కు విద్యుత్ సరఫరా జరిగి ఎలక్ట్రికల్ షాక్ తో మృతుడు చనిపోయాడని తెలిపారు.అతని తల్లి జంగా సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మామిడి రవి కుమార్ తెలిపారు.

## సీసీరోడ్డు పనులను పరిశీలించిన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ సర్కిల్ జులై 14 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ డివిజన్లోని జేజే నగర్ కాలనీలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు ఏఈ వరుణ్, రామారావు ల తో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు సీసీ రోడ్డు పనులకు వాడుతున్న మెటీరియల్ నాణ్యమైనదిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాజిద్, ప్రశాంత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాపం పసిపాప తల్లిదండ్రుల గొడవకు బలైంది

మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** కర్మ భూమిలో పూసిన ఓపువ్వా.. విరిసి విరియని ఓ చిరు నవ్వా..కన్నుల ఆశలు నీరై కారగా, తల్లిదండ్రుల గొడవకు



బలియై పోయావా అంటూ పాడుకునేలా జరిగిన సంఘటన మండల కేంద్రమైన శివ్వ ంపేటలో ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్థులు, కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేట దళితవాడకు చెందిన ఇద్దరు భార్యభర్తలు గత పది రోజుల క్రితం ఇంట్లో గొడవ పడ్డారు. తన పాప (11నెలలు) ను ఒళ్ళో పడుకోబెట్టుకొని పాలు పడుతుండగా మద్యం మత్తులో ఉన్న భర్త కోపంతో భార్యపై దాడి చేయబోగా తల్లి తప్పించుకోగా చంటిపాపకు బలంగా దెబ్బలు తగలడం జరిగినదని తెలిపారు.పసిపాప కావడంతో, దెబ్బ బలంగా తగలడంతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన పసిపాపను చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. పది రోజుల పాటు మృత్యువుతో పోరాడిన పదకొండు నెలల పసిపాప సోమవారం కన్ను మూసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనతో దళితవాడ ఒక్కసారి ఉలిక్కి పడింది.

## సినీనటి బి సరోజా దేవి మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 14....** బి. సరోజా దేవి మరణం దక్షిణ భారత సినీ రంగానికి తీరని లోటు. తెలుగు సినీ ఇండస్ట్రీతో పాటు దక్షిణాది చిత్రసీమలో అద్భుతమైన అభినయంతో, అసాధారణ నటనతో లక్షలాది మంది ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న లెజెండరీ నటి బి. సరోజా దేవి గారి మృతివార్త బాధాకరంగా ఉంది. ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్, శివాజీ గణేశన్ వంటి మహానటులతో నటించి, నాలుగు దశాబ్దాల పాటు సినీరంగంలో "అభినయ సరస్వతి"గా ఖ్యాతి పొందారు. దాదాపు 200కి పైగా సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు. భారతీయ సినిమా రంగంలో ఆమె చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ (1969), పద్మభూషణ్ (1992) అవార్డులతో సత్కరించడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. ఆమె నటించిన కిట్టూరు రాణి చెన్నమ్మ, భూకైలాస్ , శ్రీకృష్ణార్జున యుద్ధం, దానవీర శూర కర్ణ వంటి చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. ఈ విషాద సమయంలో ఆమె కుటుంబానికి, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. సరోజాదేవి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

### స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న
## ఖేడ్ శాసనసభ్యుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**నారాయణఖేడ్ జులై 14(సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని చిరు వ్యాపారులతో కలిసి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో ఎక్కువ మంది ప్రజలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వారికోసం ప్రభుత్వం మరియు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సహించే విధంగా ఉండాలని స్ట్రీట్ ఫుడ్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. తదనంతరం ఎమ్మెల్యే పలు చిరు వ్యాపారుల వద్ద కు వెళ్లి వారి ఉపాధి ఎలా ఉందో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి దాతల సహకారం





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై.14 (సాక్ష్యం న్యూస్)** వైద్య ఆరోగ్యశాఖలో దాతల సహకారం, తోడ్పాటు మరువలేనిదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్‌అన్నారు. తోడేళ్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఎన్ కె అగ్రోస్ ఎక్స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఒక రిఫ్రిజిరేటర్, 10 కుర్చీలు, మందులు పెట్టుకోవడానికి మూడు ర్యాకులు, ఒక స్ట్రెక్చర్ విరాళంగా అందించినందుకు ఆ సంస్థ వారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ఎంతగానో సహకారిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సద్విజ, డాక్టర్ మేఘన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర భవన స్థలదాత తాళ్లూరి కృష్ణారావు, ఎన్ కె అగ్రోస్ ఎక్స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పి ఆర్ ఓ శివప్రసాద్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి మంజుల సూపర్వైజర్లు వెంకన్న యాంజిలా, రాకేష్,ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాల దాట్లలో
## ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 14 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల దాట్లలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో ఈ వేడుకను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గోపు అనిత కుమారి, కే కవిత మాట్లాడుతూ విద్యార్థులకు ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుందని, చర్మవ్యాధుల భారీ నుండి కాపాడుతుందని, గోర్ల బలోపేతానికి కృషి చేస్తుందని , ఒత్తిడిని తగ్గించడానికి మరియు శరీర శక్తిని సమతుల్యం చేయడానికి సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే పాషా, ఉపాధ్యాయులు చింతల సురేష్, జి అనిత, కే రవీందర్, కే కవిత , స్కావెంజర్ ఉమా , విద్యార్థులు పాల్గొన్నారు



## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక విడుదల చేసిన జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సాక్ష్యం జూలై 14:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక ను జిల్లా కేంద్రం కలెక్టర్ ఛాంబర్లో విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడి మధ్యలో మానేసిన వారికి మరియు పదవ తరగతి ఫెయిల్ అయ్యి 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే సువర్ణ అవకాశం,15 సంవత్సరాల నుండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం లేదా ఇంటర్మీడియట్ మానేసిన వారికి మరియు ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉంటుందని మహిళలకు పలు వృత్తి విద్య వ్యాపార రంగాల్లో ఉన్నవారికి ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు వివిధ సంఘ సభ్యులకు మరియు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది ఒక చక్కటి అవకాశం అని అన్నారు అడ్మిషన్ పొందిన వారికి సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహిస్తారు. సరళమైన సర్వత్రిక విద్యా విధానం, వృత్తి విద్య ఒక సబ్జెక్టుగా ఎంపిక చేసుకునే అవకాశం కూడా ఉంటుందని ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఏవైనా ఐదు సబ్జెక్టులో కోడ్స్ పూర్తి చేయొచ్చని తెలిపారు. మహిళలకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్ లకు మరియు మాజీ సైనికఉద్యోగాల పిల్లలకు ఫీజు రాయితీ కలదని ఇందుకు గరిష్ఠ వయసు పరిమితి లేదని అన్నారు. అదేవిధంగా ఉల్లాస్ నవభారత సాక్షారత కార్యక్రమం లో భాగంగా జిల్లాలో అవగాహన కల్పించడం జరుగుతుందని కనీసం చదవడం రాయడం అంకెలు గుర్తించడం మరియు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం విధానాలతో అక్షరాస్యత కార్యక్రమం అమలు చేయబడతాయని తెలియజేశారు. అందులో భాగంగా బడి మానేసిన విద్యార్థులని గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ చేయించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డా గోవింద రాజు మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కేంద్రాలలో అడ్మిషన్ జరుగుతున్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అడ్మిషన్ కోసం జిల్లాలోని ఆయా సెంటర్లలలో సంప్రదించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎ ఎం ఓ విద్యాసాగర్,మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, డి ఎస్ ఓ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## లోహిత్ సాయి హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి



**సిద్దిపేట సాక్ష్యం జూలై 14:** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో లోహిత్ సాయి హాస్పిటల్ పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోనీ గత కొంతకాలంగా లోహిత్ సాయి హాస్పిటల్లో ట్రీట్మెంట్ సరిగా ఇవ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు పైసలకు కక్కుతి పడుతు హాస్పిటల్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. మొన్న సిద్దిపేట పట్టణానికి చెందిన అహ్మద్ ఇర్ఫాన్ ఉద్దీన్ అనే వ్యక్తి నడుచుకుంటూ హాస్పిటల్ కి రాగా అపెండెక్స్ అని చెప్పి డాక్టర్లు ఆపరేషన్ థియేటర్ కి తీసుకెళ్లి మళ్ళీ బీపీ ఎక్కువ అయింది ఎమర్జెన్సీ ఉందని చెప్పేసి హైదరాబాద్కు రిఫరీ చేయగా అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మరణించడం జరిగింది. ఇదే విషయమై ఆసుపత్రి సిబ్బందిని నిలదీయగా వారు పొంతనలేని సమాధానం చెప్తూ వారిని తప్పుదో పట్టించారు. ఇలాంటి సంఘటనలు హాస్పిటల్లో గతంలో ఎన్నో జరిగిన జిల్లా వైద్యాధికారుల నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ మామూలు వసూలు తీసుకుంటూ మాకేం తెలియదు అన్నట్టు చేతులు దులుపుకుంటున్నారు. తక్షణమే ఈ హాస్పిటల్ పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ డిమాండ్ చేసింది. లేదంటే దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జ్ పంగా బాబు స్వామి రాజు మహేష్ పాల్గొన్నారు

## ప్రభుత్వం దివ్యాంగుల గోడు పాటించుకోదా

- ఈ నెల16న సిద్దిపేటలో దివ్యాంగుల సన్నాహక సమావేశం
- ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక - దివ్యాంగుల విజయవంతం చేయండి



**సిద్దిపేట సాక్ష్యం జూలై 14:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా దివ్యాంగులకు నెలకు 6000, చేయూత, ఆసరా పెన్షన్లను నాలుగు వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు దండు శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లిగారి యాదగిరి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగుల హక్కుల సాధనకై ఆగస్టు 13న హైదరాబాదులో దివ్యాంగుల సింహగర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు దివ్యాంగుల సింహగర్జన కార్యక్రమం విజయవంతం చేయడం కోసం సిద్దిపేటలో ఈనెల 16న సన్నాక సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్ఎస్ మెట్రో గార్డెన్లో జరిగే ఈ సన్నాహక సమావేశంలో చేయూత, ఆసరా, దివ్యాంగుల పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోచిట్టెల సంపత్, బొంగోని శ్రీశైలం, జింక యాదగిరి, పిడిశెట్టి నారాయణ,అసర్ల రమేష్,సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్, ఎఎస్పీ కో-ఇంచార్జి,పెర్క పర్శరాములు జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల పరిస్థితి దయనీయంగా మారింది

- 4 రోజుల్లో సింగూరు నుండి ఘనపూర్ ప్రాజెక్టుకు రైతులకు సాగు నీటిని విడుదల చెయ్యాలి
- నీటిని విడుదల చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తాం
- మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ సాక్ష్యం జూలై 14:** మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ కు బీఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే. యం. పద్మా దేవేందర్ రెడ్డి.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, రైతులు,జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసిసోమవారం వినతి పత్రం అందజేశారు. ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్టు కు సాగునీటిని విడుదల చేయాలని లేదంటే మెదక్,నర్సాపూర్ నియోజక వర్గాల రైతులతో పెద్ద ఎత్తున మెదక్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తామని మెదక్ జిల్లా బీఅర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి లు హెచ్చరించారు. మెదక్ కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు కలెక్టరేట్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కంట కన్నీళ్లు పెట్టిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాటికి,సిద్దిపేట, గజ్వేల్,సిరిసిల్లా అంటారు తప్ప ఇక్కడి రైతుల పరిస్థితి పట్టించుకున్న పాపాన పోవడం లేదని విమర్శించారు. సింగూరులో నీళ్లు ఉన్నపటికీ ఘనపూర్ ప్రాజెక్టు కు 0.4 టీఎంసీలు వాటాగా రావాల్సినవి విడుదల చేయడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయంలో సమయానికి నీళ్లు వదిలిపించామని చెప్పారు. గత పది సంవత్సరాల్లో రైతులు ఎన్నడు రోడ్డెక్కిన పరిస్థితి లేదు అన్నారు. సింగూరు,కాళేశ్వరం జలాలు, కొండపోచమ్మ సాగర్ నుండి హాల్దీ ప్రాజెక్టుకు సాగు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ప్రోటోకాల్ పాటించండి**

నర్సాపూర్ నియోజక వర్గంలో దుబ్బాక నియోజకవర్గం లోని నార్సింగ్,చేగుంట, గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మండలాలలో అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలను కాదని ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఎమ్మెల్యేలు కానీ అధికార పార్టీ ఇన్చార్జ్లు నాయకులు చేస్తున్నారని, అధికారులు ప్రోటోకాల్ పాటించండం లేదని కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఎమ్మెల్యేకు ఎస్కార్ట్ ఇవ్వకుండా అధికార పార్టీ నేతలకు పోలీస్ లు ఎస్కార్ట్ ఇస్తున్నారని మండి పడ్డారు. ప్రోటోకాల్ విషయంలో సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం జరగకుండా చూడాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, బట్టి. జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కొకన్వీనర్ కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్, న్యాయవాది జీవన్రావు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్ కె శ్రీనివాస్, మాయ మల్లేశం, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలగౌడ్, మెదక్ నర్సాపూర్ నియోజక వర్గంలోని వివిధ మండలాల మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ద్రవిడ్ భారీ రికార్డ్ బద్దలు

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డులు తిరగరాస్తున్నాడు. ఇదివరకే దాదాపు పది రికార్డులను తన ఖాతాలో వేసుకున్న గిల్ ఇంగ్లాండ్‌తో లార్డ్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మూడో టెస్టులో రాహుల్ ద్రావిడ్ రికార్డును అధిగమించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయడం ఛేజింగ్ లో భారత జట్టుపై ఒత్తిడిని పెంచింది. అయితే, ఈ ఇన్నింగ్స్ ద్వారా రాహుల్ ద్రవిడ్ 23 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డ్ మిస్టర్ డిపెండబుల్ ద్రావిడ్ పేరట ఉండేది.మూడో టెస్టులో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేసర్ బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కీలకమైన ఈ ఇన్నింగ్స్ లో గిల్ కేవలం 6 పరుగులు చేశాడు. దీంతో ఈ టెస్ట్ సిరీస్‌లో గిల్ 607 పరుగులు చేశాడు. దాంతో ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రావిడ్ పేరిట ఉంది. ద్రావిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో జరిగిన 4 మ్యాచ్‌ల%ఖుఎ% 6 ఇన్నింగ్స్‌లలో మొత్తం 602 పరుగులు చేశాడు. ఇప్పుడు భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డుపై శుభ్‌మన్ గిల్ కన్నేశాడు. అతను టెస్ట్ సిరీస్ లో తరువాత మ్యాచ్ లలో ఇది సాధించవచ్చు. ఇంగ్లాండ్ పై టెస్ట్ సిరీస్ లో గ్రాహం గూచ్ పేరిట అత్యధిక పరుగుల రికార్డ్ ఉంది. గ్రాహం గూచ్ 1990లో 752 పరుగులు చేశాడు. గిల్ అతని రికార్డును బద్దలు కొట్టాలంటే తరువాత 4 ఇన్నింగ్స్‌లలో గిల్ 146 పరుగులు చేయాలి. గిల్ ఈ సిరీస్‌తో టెస్ట్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో అతను సెంచరీ చేశాడు. రెండో టెస్ట్‌లో అతను 430 పరుగులు (269౦161) చేశాడు. ఓ టెస్టుల్లో ఒక భారత బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. జో రూట్ సెంచరీతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేసింది. భారత్ నుంచి మొదటి ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ సెంచరీ చేయడంతో పాటు పంత్, జడేజాల హాఫ్ సెంచరీలతో ఇండియా కూడా 387 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో కేవలం 192 పరుగులకు ఆలౌట్ అయింది, నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ సైతం 4 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసింది. ఐదవ రోజున భారత్ విజయానికి 135 పరుగులు చేయాలి. మరోవైపు ఇంగ్లాండ్ నెగ్గాలంటే 6 వికెట్లు తీయాలి. కేఎల్ రాహుల్ 33 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. భారత్ ఆశలన్నీ అతడి మీదే ఉన్నాయి. పంత్ వేగంగా పరుగులు చేయడం జట్టుకు కలిసి రానుంది.

# సిరాజ్‌కు రూ. 2 లక్షల 25 వేల జరిమానా..!

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్( ఐసీసీ) చర్యలు తీసుకుంది. ఐదు టెస్టల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్‌లో సిరాజ్.. ప్రత్యర్థి ఆటగాడి పట్ల అనుచిత ప్రవర్తంచడాన్ని తప్పుబట్టిన ఐసీసీ.. రూల్స్ ప్రకారం అతని మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించడంతో పాటు ఓ డీమెరిట్ పాయింట్ కేటాయించింది.నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్‌ను ఔట్ చేసిన తర్వాత సిరాజ్ ఆగ్రహంగా సంబరాలు చేసుకున్నాడు. అతనిపైకి దూసుకెళ్లి కమాన్ అంటూ గట్టిగా అరిచాడు. ఈ క్రమంలో ఇద్దరి భుజాలు ఢీకొట్టుకున్నారు. సిరాజ్ చర్యను తప్పుబట్టిన అంపైర్లు.. ఆ సమయంలోనే అతన్ని మందలించారు. నాలుగో రోజు ఆట అనంతరం అంపైర్ల ఫిర్యాదుతో విచారణ జరిపిన మ్యాచ్ రిఫరీ నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నాడు. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.5 ప్రకారం 'ప్రత్యర్థి ఆటగాడి పట్ల అనుచితంగా ప్రవర్తించడం, అసభ్యకర భాషను ఉపయోగించడం, బ్యాటర్ ఔటై వెళ్తున్నప్పుడు దూకుడుగా వ్యవహరించడం అపరాధం'అని ఐసీసీ పేర్కొంది.మ్యాచ్ రిఫరీ ముందు సిరాజ్ తన తప్పిదాన్ని అంగీకరంచాడు. గత 24 నెలల్లో సిరాజ్ చేసిన రెండో తప్పిదమిది. ప్రస్తుతం అతను ఖాతాలో రెండు డీమెరిట్ పాయింట్స్ ఉన్నాయి. రెండేళ్ల కాలంలో ఆటగాడి ఖాతాలో 4 డీమెరిట్ పాయింట్స్ ఉంటే మ్యాచ్ నిషేధం ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది. సిరాజ్ ఖాతాలో మరో రెండు పాయింట్స్ చేరితే నిషేధం పడుతుంది. టెస్ట్‌ల్లో భారత ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజు కింద బీసీసీఐ రూ. 15 లక్షలు చెల్లిస్తోంది. ఇందులో రూ. 15 శాతం కోత అంటే రూ. 2.25 లక్షలు. అయితే ఇది భారత ఆటగాళ్లకు లెక్కే కాదని నెటిజన్లు, మాజీ క్రికెటర్లు అంటున్నారు.



# కేఎల్ రాహుల్ ఔట్‌పై గవాస్కర్ తీవ్ర అసంతృప్తి

క్రికెట్ లో డెసిషన్ రివ్యూ సిస్టమ్ అనేది అంపైర్ నిర్ణయాలపై స్పష్టతనిచ్చే ఒక ముఖ్యమైన సాధనంగా మారింది. అయితే, లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్‌ను అవుట్ చేసిన తీరుపై భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. మ్యాచ్‌లోని ఒక కీలక సందర్భంలో, కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్ బౌలర్ బంతికి ఎల్బీడబ్ల్యూగా అవుట్ అయ్యాడు. ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చినప్పటికీ, ఇంగ్లాండ్ జట్టు రివ్యూకు వెళ్లింది. డీఆర్ఎస్‌లో బంతి మిడిల్ స్టంప్‌ను తాకుతుందని చూపించడంతో రాహుల్‌ను అవుట్‌గా ప్రకటించారు.ఈ నిర్ణయంపై కామెంటరీ బాక్స్‌లో ఉన్న సునీల్ గవాస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డీఆర్ఎస్‌లో బంతి ప్రయాణించిన తీరు, స్టంప్స్‌ను తాకిన వైనంపై ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. "ఆశ్చర్యంగా, ఈ బంతి అంతగా ఎగరలేదు. భారత బౌలర్లు బౌలింగ్ చేసినప్పుడు చాలాసార్లు సమీక్షలలో బంతి స్టంప్‌ల పైనుంచి వెళ్తున్నట్లు చూపించాయి" అని గవాస్కర్ వ్యాఖ్యానించాడు."నేను ఈ టెక్నాలజీని ప్రశ్నిస్తున్నాను" అంటూ ఫైర్ అయ్యారు. ఆయన మాటల్లో డీఆర్ఎస్‌లోని "అంపైర్స్ కాల్" అనే నిబంధనపై కూడా అసంతృప్తి వ్యక్తమైంది. "అంపైర్స్ కాల్" అనేది ఫీల్డ్ అంపైర్ నిర్ణయానికి అనుకూలంగా ఉండే ఒక నియమం. ఇది కొన్నిసార్లు వివాదాలకు దారి తీస్తుంది.సునీల్ గవాస్కర్ డీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు.



గతంలోనూ పలు సందర్భాల్లో ఈ టెక్నాలజీపై ఆయన తన సందేహాలను, అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ముఖ్యంగా, బ్యాటర్లు అవసరం లేకపోయినా డీఆర్ఎస్‌ను వినియోగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఇది అంతర్జాతీయ క్రికెట్. ఈ విషయం మీకు తెలియకపోవచ్చు.. స్కూల్ క్రికెట్ కాదు" అంటూ ఒకానొక సందర్భంలో వ్యాఖ్యానించారు. క్రికెట్‌లో నిర్ణయాలను మరింత ఖచ్చితంగా చేయడానికి డీఆర్ఎస్‌ను ప్రవేశపెట్టారు. అయితే, కొన్ని సందర్భాల్లో డీఆర్ఎస్ నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, బాల్ ట్రాకింగ్ టెక్నాలజీ, హాక్-ఐ వంటివి చూపించే ఫలితాలు కొన్నిసార్లు ప్రేక్షకులకు, ఆటగాళ్లకు, విశ్లేషకులకు కూడా గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి.సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు డీఆర్ఎస్‌పై ప్రశ్నలు లేవనెత్తడం, ఈ టెక్నాలజీ విశ్వసనీయతపై పునరాలోచన చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. టెక్నాలజీని మెరుగుపరచడం, దానిలో పారదర్శకతను పెంచడం ద్వారా మాత్రమే దీనిపై పూర్తి నమ్మకాన్ని కల్పించగలరు. లేకపోతే, ఆటలో ఉత్కంఠతను పెంచే బదులు, వివాదాలను సృష్టించే సాధనంగానే డీఆర్ ఎస్ మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# మరోసారి నిరాశపరిచిన కరుణ్ నాయర్

లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ మూడో టెస్టులో భారత బ్యాటర్ కరుణ్ నాయర్ మరోసారి నిరాశపరిచాడు. కీలక సమయంలో బ్యాటింగ్‌కు వచ్చి పెద్దగా పరుగులు చేయకుండానే ఔటవడంతో సోషల్ మీడియాలో అభిమానుల ఆగ్రహానికి గురయ్యాడు. ట్రిపుల్ సెంచరీ వీరుడిగా పేరు తెచ్చుకున్న కరుణ్ నాయర్, సుదీర్ఘ విరామం తర్వాత టెస్టు జట్టులోకి రీఎంట్రీ ఇచ్చినప్పటికీ, తన ప్రదర్శనతో ఆకట్టుకోలేకపోతున్నాడు. దీంతో అభిమానులు శ్రేయాస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇంగ్లాండ్ పర్యటనలో కరుణ్ నాయర్ వరుసగా విఫలమవుతున్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన ఐదు ఇన్నింగ్స్‌లలో నాయర్ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అవ్వగా, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 20 పరుగులు మాత్రమే చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో 31, 26 పరుగులు మాత్రమే చేశాడు. ఇక లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేసి మంచి ఆరంభాన్ని పొందినప్పటికీ, దానిని భారీ స్కోర్‌గా మలచలేకపోయాడు. మొత్తం మీద ఈ సిరీస్‌లో కరుణ్ నాయర్ ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్ లలో 0, 20, 31, 26, 40, 14 పరుగులు చేశాడు. పేలవమైన ప్రదర్శన కారణంగా, కరుణ్ నాయర్ టెస్ట్ కెరీర్ ఇంగ్లాండ్ పర్యటనలోనే ముగియవచ్చు. ట్రిపుల్ సెంచరీ చేసిన ఆటగాడిగా, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి జట్టులోకి వచ్చిన నాయర్, అంతర్జాతీయ స్థాయిలో తన ఫామ్‌ను కొనసాగించలేక పోతున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కరుణ్ నాయర్ వరుస వైఫల్యాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్స్ నడుస్తున్నాయి. అభిమానులు "నాయర్ ఖేల్ ఖతం", "ఇక దేశవాళీ క్రికెట్ ఆడుకో" అంటూ తీవ్రంగా స్పందిస్తున్నారు. కీలకమైన టెస్టు సిరీస్‌లో ఒక సీనియర్ బ్యాటర్ నుంచి ఇలాంటి ప్రదర్శనను ఊహించలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.అదే సమయంలో, చాలా మంది అభిమానులు శ్రేయాస్ అయ్యర్‌ను టెస్టు జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. శ్రేయాస్ అయ్యర్ ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అతను రంజీ ట్రోఫీలో ముంబై తరపున కీలకమైన సెంచరీలు సాధించి ఫామ్‌లో ఉన్నాడు. ముఖ్యంగా, అతను దూకుడైన బ్యాటింగ్‌తో పాటు ఒత్తిడిలో నిలబడగల సత్తా ఉందని నిరూపించుకున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో, మధ్య వరుసలో బ్యాటింగ్ భారాన్ని మోయగల సత్తా శ్రేయాస్ అయ్యర్‌కు ఉందని అభిమానులు విశ్వసిస్తున్నారు. గతంలో టీ20, వన్డే ఫార్మాట్లలో అయ్యర్ అద్భుతమైన ప్రదర్శనలు చేయడమే కాకుండా, టెస్టుల్లో కూడా మంచి ఆరంభాలను ఇచ్చాడు. అతనికి జట్టులో తగినన్ని అవకాశాలు లభించడం లేదని కూడా పలువురు అభిప్రాయపడుతున్నారు.కరుణ్ నాయర్ ప్రస్తుత ప్రదర్శన సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. నాలుగో టెస్టుకు అతడిని తుదిజట్టు నుంచి తప్పించాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. అతని స్థానంలో ఫామ్‌లో ఉన్న శ్రేయాస్ అయ్యర్‌కు అవకాశం కల్పించాలనే వాదనకు బలం చేకూరుతోంది.
యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే వాదనతో పాటు, సీనియర్ ఆటగాళ్లకు కూడా తగినన్ని అవకాశాలు ఇవ్వాలనే మరో వాదన కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో భారత జట్టు యాజమాన్యం, సెలెక్టర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.



# బాల్ షేపవుట్ పై నేనేం వ్యాఖ్యానించలేను

## భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా

తాజా ఇంగ్లాండ్ పర్యటనలో ఒక ఇష్యూ అటు ఇండియాను, ఇటు ఇంగ్లాండ్ ను ఇబ్బంది పెడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆట మధ్యలోనే బాల్ పాడవడం, దాన్ని మార్చడం కోసం అంపైర్లతో చర్చించడం ఇరుజట్ల ఆటగాళ్లు రెగ్యులర్ గా చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలా పరిస్థితి రావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ముఖ్యంగా కొత్త బంతి కూడా పది ఓవర్లు వేసిన తర్వాత కూడా షేప్ ఔట్ అయిపోవడం, అంపైర్ల తమ దగ్గరున్న పరికరాల ద్వారా దాన్ని పరీక్షించడం నిత్య కృత్యంగా అవుతోంది. తాజాగా దీనిపై భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా వ్యాఖ్యానించాడు. బంతి ఇలా తరచూ షేపవుట్ అవడంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. అయితే తెలివిగా దీనిపై నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా, బంతి షేపౌట్ కావడంపై మాత్రం చురకలు అంటించాడు. బంతి ఇలా తరచూ ఇబ్బంది పెడుతుందని చెప్పి, ఐసీసీ ఆగ్రహానికి గురికానని బుమ్రా చెప్పుకొచ్చాడు. తాను చాలా కష్టపడి, బౌలింగ్ చేస్తున్నానని, ఇలా బంతి షేపౌట్ పై వ్యాఖ్యలు చేసి, మ్యాచ్ ఫీజులో కోత విధించుకోవడం తనకిష్టం లేదని వ్యాఖ్యానించాడు. అయితే బంతి రూపురేఖల వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినా కూడా అలాగే బౌలింగ్ చేస్తున్నట్లు తెలిపాడు. ముఖ్యంగా కొన్ని సార్లు అంపైర్లను సంప్రదిస్తే వేరే బంతి ఇస్తున్నారని, మరికొన్నిసార్లు మాత్రం.. కొత్త బంతి లభించడం లేదని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా బంతి మార్పు తన చేతిలో లేదని, తను మాత్రం మంచి బౌలింగ్ తో ఆడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఇక మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో తను రెండు వికెట్లు తీయడం వెనక బుమ్రా కృషి ఉందని తెలుగు కుర్రాడు నితీవ్ రెడ్డి వ్యాఖ్యనించగా, దాన్ని సున్నితంగా బుమ్రా తోసి పుచ్చాడు. తాను దీనిపై ఏం సలహాలు ఇవ్వలేదని, ఇప్పటి యువతరం కుర్రాళ్లు చాలా ఉత్సాహంగా అన్నీ నేర్చుకుంటున్నారని ప్రశంసించాడు. నిజానికి తనంతట తానుగా మధ్యలోకి వెళ్లి ఎవరికీ సలహాలు ఇవ్వబోనని, ఎందుకంటే తన బౌలింగ్ శైలి, లైన్ అండ్ లెంగ్త్ డిఫరెంట్ గా ఉంటాయని చెప్పుకొచ్చాడు. అయితే ఎవరైనా సాయం కోసం మాత్రమే కచ్చితంగా హెల్ప్ చేస్తానని, వాళ్లను గైడ్ చేసేందుకు సదా సిద్ధంగా ఉంటానని చెప్పుకొచ్చాడు. ఇక రెండో రోజు కూడా రెండసార్లు ఇండియా కెప్టెన్ శుభమాన్ గిల్ అంపైర్లతో వాదనకు దిగాడు. మరోవైపు ఇంగ్లాండ్ కూడా బంతి షేపవుట్ కావడంపై అంపైర్లతో చర్చలు చేశారు. బంతి త్వరగా పాడవడంపై పలువురు మాజీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మూడో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగా, ఇండియా కూడా సరిగ్గా అదే స్కోరుకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసేసరికి ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో 2/0 చేసింది.

# హ్యారీ బ్రూక్ కవ్వింపులు!


టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిపై ఇంగ్లండ్ ఆటగాళ్లు మూకుమ్మడిగా మాటల దాడి చేశారు. అతని ఏకాగ్రత దెబ్బతినేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో విసిగించారు. 'నీ స్థాయి ఏంటో తెలుసా?'అని కవ్వింపులకు దిగారు. ముఖ్యంగా హ్యారీ బ్రూక్.. నితీష్ కుమార్ రెడ్డిన అన్న మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. నితీష్ మాత్రం వాటికి స్పందించకుండా తన బ్యాటింగ్‌ను కొనసాగించే ప్రయత్నం చేశాడు. కానీ లంచ్ బ్రేక్ ముందు క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి ముంగిట నిలిచింది. 58/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. పిచ్ నుంచి లభించిన సహకారాన్ని అందిపుచ్చుకున్న ఇంగ్లండ్ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు తీసారు. జట్టును ఆదుకుంటాడని భావించిన రిషభ్ పంత్‌ను జోఫ్రా ఆర్చర్ క్లీన్ బౌల్డ్ చేయగా.. క్రీజులో సెట్ అయిన కేఎల్ రాహుల్‌ను బెన్ స్టోక్స్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్(0)ను ఆర్చర్ అద్భుతమైన రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 80 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో రవీంద్ర జడేజాతో కలిసి నితీష్ కుమార్ రెడ్డి ఆచితూచి ఆడారు.ఈ ఇద్దరూ ఆచితూచి ఆడి ఇంగ్లండ్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. దాంతో సహనం కోల్పోయిన ఇంగ్లండ్ ఆటగాళ్లు నోటికి పనిచెప్పారు. ఓవైపు నితీష్ కుమార్ రెడ్డితో పాటు మరోవైపు రవీంద్ర జడేజాతో వాగ్వాదానికి దిగారు. వారి ఏకాగ్రతను దెబ్బతీసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే నితీష్ కుమార్ రెడ్డికి చేరువగా వచ్చిన హ్యారీ బ్రూక్.. అతన్ని తక్కువగా చేస్తూ మాట్లాడాడు. ' సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఉన్నప్పుడు నీ నోటి నుంచి ఒక్క మాట కూడా వచ్చేది కాదు. నీ గురించి నువ్వేం అనుకుంటున్నావ్'అని అన్నాడు. ఈ మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి.మరోవైపు బ్రైడన్ కార్స్, జడేజా మధ్య కూడా వాగ్వాదం చోటు చేసుకుంది. పరుగు తీసే క్రమంలో బ్రైడన్ కార్స్‌కు జడేజా తాకగా.. అతను నోటికి పనిచెప్పాడు. జడేజా కూడా ధీటుగా బదులివ్వడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. బెన్ స్టోక్స్ జోక్యం చేసుకొని ఇద్దరి ఆటగాళ్లను విడదీసాడు. లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 8 వికెట్లకు 112 పరుగులు చేసింది.



**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 387 ఆలౌట్ (జోరూట్ 104, బుమ్రా 5/74)**
**భారత్ తొలి ఇన్నింగ్స్ 387 ఆలౌట్( కేఎల్ రాహుల్ 100, క్రిస్ వోక్స్ 3/84)**
**ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 192 ఆలౌట్( జోరూట్ 40, వాషింగ్టన్ సుందర్ 4/22)**
**భారత్ రెండో ఇన్నింగ్స్112/8( రవీంద్ర జడేజా 17 బ్యాటింగ్)**

# విడాకులు తీసుకుంటున్న సైనా నెహ్వాల్

మరో స్టార్ సెలబ్రిటీ కపుల్ విడాకులు తీసుకుంటోంది. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. కశ్యప్, తాను విడాకులు తీసుకుంటున్నామని సైనా నెహ్వాల్ తన సోషల్ మీడియాలో ఈ విషయాన్ని తెలియజేశారు. బ్యాడ్మింటన్ కోర్టులో వీరిద్దరి ప్రేమ కథ ప్రారంభమైంది. వీరిద్దరూ హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో కలిసి శిక్షణ పొందారు. అకాడమీలో మొదలైన వీరి పరిచయం స్నేహంగా మారింది. అది ప్రేమగా మారి పెళ్లిపీటలెక్కింది. తమ విడాకుల ప్రకటనతో అభిమానులకు సైనా, కశ్యప్ షాకిచ్చారు.బ్యాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక నోట్ షేర్ చేశారు. "జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు దారుల్లో నడిపిస్తుంది. చాలా ఆలోచించిన తరువాత నేను, నా భర్త పారుపల్లి కశ్యప్ విడిపోవాలని నిర్ణయం తీసుకున్నాం. మేము ఒకరికొకరు పరస్పరం మానసిక ప్రశాంతతతో పాటు ఎంతో అభివృద్ధి చెందాలని, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని ఆకాంక్షిస్తున్నాం. ఇప్పటివరకూ ఉన్న చిరస్మరణీయ క్షణాలకుగానూ కృతజ్ఞతలు. మంచి భవిష్యత్తు ఉండాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ' సైనా పోస్ట్ చేశారు. ఈ కీలక సమయంలో మమ్మల్ని అర్థం చేసుకోవాలని, మా ప్రైవసీకి భంగం కలిగించకుండా ఉండాలని సైనా నెహ్వాల్ కోరారు. సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ లు డిసెంబర్ 14, 2018 న ఘనంగా వివాహం చేసుకున్నారు. హర్యానాలోని హిసార్‌లో జన్మించిన సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ కంటే 3 సంవత్సరాలు చిన్నది. పెళ్లి సమయంలో పారుపల్లి కశ్యప్ వయసు 31 సంవత్సరాలు, కాగా సైనా నెహ్వాల్‌కు 28 ఏళ్లు. పెళ్లి తరువాత సైనా రాజకీయాల్లోకి కూడా ప్రవేశించింది. ఆమె 2020లో బీజేపీ పార్టీలో చేరడం తెలిసిందే. సైనా నెహ్వాల్ 15 సంవత్సరాల వయస్సులో 2005లో ఆసియా టోర్నమెంట్‌ను గెలుచుకుంది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో ఆమె బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించింది. ఇది ఒలింపిక్స్‌లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన. సైనా నెహ్వాల్ తన కెరీర్‌లో ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్‌లో 3 స్వర్ణ పతకాలు గెలుచుకోగా.. ఇందులో 2 మహిళల సింగిల్స్, ఒకటి మిక్స్‌డ్ డబుల్స్‌లో సాధించింది.2015లో, సైనా నెహ్వాల్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్‌లో నెంబర్ వన్ స్థానాన్ని పొందిన మొదటి భారతీయ మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. పారుపల్లి కశ్యప్ విషయానికి వస్తే, అతను 2014 గ్లాస్గో కామన్వెల్త్‌లో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. పారుపల్లి కశ్యప్ 2013లో తన కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాధించాడు.





# U/A సర్టిఫికెట్ పొందిన 'హరి హర వీరమల్లు' చిత్రం

## జూలై 20న వైజాగ్ లో ఘనంగా ప్రీ రిలీజ్ వేడుక

దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1 – స్వార్డ్ vs స్పిరిట్'. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఈ పీరియడ్ యాక్షన్ చిత్రం జూలై 24, 2025 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మరో పది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానున్న 'హరి హర వీరమల్లు' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ సినిమా సెన్సార్ నుంచి U/A సర్టిఫికేట్ ను పొందింది.

17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో తెరకెక్కిన చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. చారిత్రక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా.. న్యాయం, ధర్మం కోసం పోరాడిన వీరుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, నర్గీస్ ఫఖ్రీ, నోరా ఫతేహి వంటి అద్భుతమైన తారాగణం నటించింది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం సమకూర్చారు.

ట్రైలర్ విడుదలైన తర్వాత 'హరి హర వీరమల్లు'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు సైతం ట్రైలర్ ను ఎంతగానో ప్రశంసించారు. ఈ చిత్రం వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు నమోదు చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

సెన్సార్ బోర్డు సభ్యుల ప్రశంసలు
'హరి హర వీరమల్లు' చిత్రం సెన్సార్ నుంచి U/A సర్టిఫికేట్ ను పొందింది. ఈ చిత్ర నిడివి 2 గంటల 42 నిమిషాలు. ఈ రెండున్నర గంటల వెండితెర అద్భుతం.. సెన్సార్ బోర్డు సభ్యులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా సినిమాకి ప్రధాన బలంగా నిలిచిన ఆకర్షణీయమైన కథనాన్ని, భారీ విజువల్స్ ను వారు ప్రశంసలతో ముంచెత్తారు.

### వైజాగ్ లో ఘనంగా ప్రీ రిలీజ్ వేడుక

'హరి హర వీరమల్లు'పై అంచనాలను మరింత పెంచుతూ.. జూలై 20వ తేదీన వైజాగ్ లో ఘనంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివస్తారని భావిస్తున్నారు.

తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళ భాషలలో విడుదలవుతున్న 'హరి హర వీరమల్లు' సినిమా అసలుసిసలైన పాన్-ఇండియన్ సినిమాటిక్ అనుభూతిని అందించబోతోంది. USAలో ఇప్పటికే ఈ చిత్రం యొక్క అడ్వాన్స్ సేల్స్ కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. యాక్షన్, డ్రామా మరియు భావోద్వేగాల మేళవింపుతో రూపుదిద్దుకున్న ఈ చారిత్రాత్మక గాథను వెండితెరపై చూడటానికి అభిమానులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. అందుకే తమ టిక్కెట్లను ముందుగానే పొందాలని కోరుకుంటున్నారు. దీంతో ఒక్క USAలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 'హరి హర వీరమల్లు' టికెట్లకు భారీ డిమాండ్ ఏర్పడి.. ఎప్పుడెప్పుడు బుకింగ్స్ ఓపెన్ అవుతాయా అని ఎదురుచూస్తున్నారు.
ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ దయాకర్ రావు నిర్మించారు. సత్యం, విశ్వాసం, స్వేచ్ఛ కోసం జరిగే యుద్ధాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో చూడటానికి సిద్ధంగా ఉండండి.

# అగ్రహారంలో అంబేద్కర్ అసాధారణ విజయం సాధించాలి!!

మన భారత రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల స్ఫూర్తితో రూపొందిన చిత్రం "అగ్రహారంలో అంబేద్కర్". "దళిత సంచలనం" పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేశారు. కృష్ణచైతన్య ఎన్నో కష్టాలు పడి తెరకెక్కించిన ఈ చిత్రం అసాధారణ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ అభిమానులైన ప్రతి ఒక్కరూ "అగ్రహారంలో అంబేద్కర్" చిత్రం చూసి తీరాలని పిలుపునిచ్చారు!!




ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ – లక్ష్మోజి ఫిల్మ్స్ పతాకంపై మంతా కృష్ణచైతన్య స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. ఆయన మాట్లాడుతూ..."అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా తెరకెక్కిన ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేసిన మందా కృష్ణగారికి బిగ్ బిగ్ థాంక్స్. ఈ చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం, కుల మత ప్రాంత వర్గ వైషమ్యాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్ కు గొప్ప నివాళిగగా.. ఎన్నో వ్యయప్రయాసలకు లోనై తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాం" అన్నారు!!

## సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం " K-ర్యాంప్" సినిమా నుంచి 'ది రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ రిలీజ్, దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " K-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు.



"K-ర్యాంప్" మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

ఈ రోజు " K-ర్యాంప్" సినిమా నుంచి 'రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ లో మాస్ ఆటిట్యూడ్ ఉన్న కుమార్ అనే యువకుడిగా కిరణ్ అబ్బవరం కనిపించారు. చిల్ కావడంలో అతనికి పోటీ లేదు. ఈ క్యారెక్టర్ ను ఫుల్ ఎనర్జీతో పర్ ఫార్మ్ చేశారు కిరణ్ అబ్బవరం. ఈ గ్లింప్స్ చివరలో 'మనం ఏఎంబీ సినిమాలో మలయాళ ప్రేమకథలు చూసి హిట్ చేస్తాం, కానీ తెలుగు ప్రేమ కథలతోనే మనకు ప్రాబ్లం. ఎందుకంటే ఆ సినిమాల్లో ఉండే ఆంథెటిసిటీ మన సినిమాల్లో ఉండదు. ప్రేమ మాత్రం బాగుండాలని కోరుకుంటాం..' అంటూ కిరణ్ అబ్బవరం చెప్పిన డైలాగ్ గ్లింప్స్ కు హైలైట్ గా నిలుస్తోంది. 'రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ చూస్తే " K-ర్యాంప్" తో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ గ్యారెంటీ అని తెలుస్తోంది.



## RB చౌదరి సూపర్ గుడ్ ఫిల్మ్స్ 99వ చిత్రంగా 'విశాల్ 35' ప్రాజెక్ట్.. కార్తీ, జీవా ముఖ్య అతిథులుగా ఘనంగా పూజా కార్యక్రమాలు

దక్షిణ సినిమా ప్రముఖ నటులలో ఒకరైన నటుడు విశాల్ ఇటీవల 'మధ గజ రాజా' చిత్రంతో భారీ బ్లాక్ బస్టర్ హిట్ సాధించారు. ఆ చిత్రం విజయం తర్వాత విశాల్ ఇప్పుడు తన 35వ చిత్రాన్ని ప్రారంభించారు. దీనిని ప్రముఖ నిర్మాత RB చౌదరి ప్రతిష్టాత్మక బ్యానర్ సూపర్ గుడ్ ఫిల్మ్స నిర్మిస్తోంది. RB చౌదరి 1990లో 'పుదు వసంతం' చిత్రంతో సూపర్ గుడ్ ఫిల్మ్స‌ను ప్రారంభించారు. అప్పటి నుండి ఈ బ్యానర్ అనేక విజయవంతమైన చిత్రాలను అందించింది. తమిళ, తెలుగు సినిమాకు అనేక మంది కొత్త దర్శకులను పరిచయం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. ప్రస్తుతం విశాల్‌తో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ సూపర్ గుడ్ ఫిల్మ్స బ్యానర్‌కి 99వ చిత్రం.

ఈ కొత్త చిత్రానికి రవి అరసు దర్శకత్వం వహించనున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. నటుడు విశాల్, దర్శకుడు రవి అరసు కాంబోలో ఇది మొదటి చిత్రం. ముఖ్యంగా 'మధ గజ రాజా' చిత్రం ఘన విజయం తర్వాత విశాల్ మరోసారి సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్‌తో జతకట్టడం విశేషం. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేయనున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మార్క్ ఆంటోనీ విజయం తర్వాత సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ మరోసారి ఈ చిత్రానికి విశాల్‌తో కలిసి పనిచేస్తున్నారు. నటి దుషార విజయన్ విశాల్ సరసన కథానాయికగా నటించనున్నారు.
ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఈ రోజు (జూలై 14) ఉదయం చెన్నైలో అట్టహాసంగా జరిగింది. దర్శకుడు వెట్రిమారన్, శరవణ సుబ్బయ్య (సిటిజన్), మణిమారన్ (NH4), వెంకట్ మోహన్ (అయోగ్య), శరవణన్ (ఎంగేయుమ్ ఎప్పోదుం), నటులు కార్తీ, జీవా, డిఓపి ఆర్థర్ ఎ విల్సన్, డిస్ట్రిబ్యూటర్ తిరుప్పూర్ సుబ్రమణ్యం వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చెన్నైలో చిత్రీకరణ ప్రారంభించి 45 రోజుల సింగిల్ షెడ్యూల్ లో షూటింగ్‌ను పూర్తి చేయనున్నారు. మిగిలిన వివరాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు.

## జూనియర్'తో కిరీటి రూపంలో మరో ప్రామిసింగ్ స్టార్ ఇండస్ట్రీకి వస్తున్నాడు. ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను: ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సూపర్ స్టార్ శివరాజ్ కుమార్

ప్రముఖ వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా జూలై 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ బెంగళూరులో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం . కిరీటీ నాకు చిన్నప్పటినుంచి తెలుసు. జూనియర్ టీజర్, ట్రైలర్,పాటలు చూశాను. కిరీటి చాలా అద్భుతంగా డాన్స్ చేశాడు. తన పెర్ఫార్మన్స్ చాలా బాగుంది. కిరిటి రూపంలో మరో ప్రామిసింగ్ స్టార్ ఇండస్ట్రీకి వస్తున్నాడు. తను డాన్స్ లో సూపర్ సీనియర్ అనిపిస్తున్నారు. అలాగే శ్రీలీల కూడా మంచి డ్యాన్సర్. వారి కెమిస్ట్రీ చాలా బాగుంది. జెనీలియా గుడ్ హ్యూమన్ బీయింగ్. తను ఈ సినిమాలో చాలా చక్కని పాత్ర పోషించారు. రవిచంద్రన్ అన్నతో నాకు ఎప్పటినుంచో స్నేహం ఉంది. ఆయన ఈ సినిమాలో అద్భుతమైన క్యారెక్టర్ చేస్తున్నారు. డైరెక్టర్ సినిమాని చాలా అద్భుతంగా తీశారని ప్రమోషనల్ కంటెంట్ చూస్తే అర్థమవుతుంది. దేవిశ్రీప్రసాద్ మ్యూజిక్ సూపర్ స్టార్. జనార్ధన్ రెడ్డి గారు ఈవెంట్ గురించి చెప్పినప్పుడు తప్పకుండా వస్తాను. ఇది నా ఫ్యామిలీ ఈవెంట్ అని చెప్పాను. కిరీటికి ఎప్పుడు నా ఆశీస్సులు ఉంటాయి. కిరీటికి శ్రీలీలకి టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. జూలై 18న రిలీజ్ అవుతున్న సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను'అన్నారు.



గాలి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి విచ్చేసి చిత్ర బృందాన్ని ఆశీర్వదించిన డాక్టర్ శివరాజ్ కుమార్ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ఈ సినిమాలో రవిచంద్రన్ గారు, కిరీటి నటించిన సీన్స్ అన్ని అద్భుతంగా ఉన్నాయి. ఎన్నో సినిమాలతో ప్రేక్షకులను అలరించిన జెనీలియా గారు ఈ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. వారికి ధన్యవాదాలు. ఈ సినిమాలో ఆమె పాత్ర చాలా అద్భుతంగా ఉంటుంది. ఆ పాత్రని దేశము మొత్తం అభిమానిస్తుంది. బాహుబలి లాంటి అద్భుతమైన సినిమాలకు పనిచేసిన కెమెరామెన్ స్నిల్ కుమార్ గారు ఈ సినిమాకి పనిచేయడం కిరీటి అదృష్టం. నేను సాయి గారు కర్ణాటకలో ఒకే స్కూల్లో చదువుకున్నాం. వారాహి బ్యానర్ తో ఆయన దేశవ్యాప్తంగా చాలా అద్భుతమైన పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. కిరీటి చిన్న వయసులో ఉన్నప్పుడే తనతో సినిమా చేస్తానని ఆయన చెప్పడం గొప్ప ఆశీర్వాదం. శ్రీలీల నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. తను దేశవ్యాప్తంగా చాలా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నారు .పునీత్ రాజ్ కుమార్ గారి ఆశీస్సులు కిరీటిపై ఉన్నాయి. జేమ్స్ సినిమా సమయంలో కిరీటికి ఆయనతో సమయాన్ని గడిపే అదృష్టం దక్కింది. కిరీటికి చిన్నప్పటినుంచి యాక్టింగ్ డాన్సింగ్ అంటే ఇష్టం. తను ఒక పాషన్ తోనే ఈ పరిశ్రమలోకి వస్తున్నాడు. కిరీటిపై అందరి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. చాలా మంచి సినిమా ఇది. మన ఇంట్లో జరిగే కథలాగా ఉంటుంది. తప్పకుండా సినిమాని చూసి మీరందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను'అన్నారు.

యాక్టర్ రవిచంద్రన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా ఒక తండ్రి కల గురించి. ఈ సినిమాతో మూడేళ్ల జర్నీ ఉంది. ఈ టీమ్ అందరితో ఒక ఎమోషన్ ఉంది. ఇందులో నేను ప్లే చేసిన ఫాదర్ క్యారెక్టర్ చాలా స్పెషల్ గా ఉంటుంది. ఈ క్యారెక్టర్ ని ప్లే చేయడం చాలా ఆనందంగా ఉంది. తండ్రి కొడుకుల అనుబంధం వారి మధ్య ఉన్న భావోద్వేగం అందరినీ కదిలిస్తుంది. ఇలాంటి అద్భుతమైన కథరాసిన రాధాకృష్ణకి సెల్యూట్. ఇది ఎక్స్ట్రార్డినరీ మూవీ. సెంథిల్ కుమార్. దేవి శ్రీ ప్రసాద్ గారు, జెనీలియా గారు అందరూ ఈ సినిమాకి గొప్ప బలాన్ని చేకూర్చారు. ఫాదర్స్ అండ్ ఎమోషనల్ ఈ సినిమాకి ప్రధాన బలం. కిరీటి 100% ఎఫర్ట్ పెట్టాడు. సినిమా ప్రారంభమైంచి చివరి వరకు ఒక విద్యార్థి లాగే నేర్చుకున్నాడు. ప్రతిక్షణం క్యారెక్టర్ లోనే జీవించాడు. జూలై 18న థియేటర్స్ లో జూనియర్ ని సెలబ్రేట్ చేసుకుందాం.'అన్నారు.

హీరో కిరీటి మాట్లాడుతూ... అందరికి నమస్కారం. శివన్న గారికి కృతజ్ఞతలు.శివన్న గారు, అప్పు గారు నేను సినిమాల్లోకి రావడానికి ఇన్స్పిరేషన్. నాకు ఇంత మంచి సినిమాతో లాంచ్ చేస్తున్న నిర్మాత సాయి గారికి నేను జీవితాంతం రుణపడి ఉంటాను. డైరెక్టర్ రాధాకృష్ణ ఈ సినిమా కోసం మూడేళ్లు డెడికేటెడ్ గా వర్క్ చేశారు. ఒక బ్రదర్ లాగా సపోర్ట్ చేశారు. ఆయన తప్పకుండా భవిష్యత్తులో చాలా పెద్ద డైరెక్టర్ అవుతారు. జెనీలియా గారు 13 ఏళ్ల తర్వాత మళ్లీ స్క్రీన్ పై కం బ్యాక్ ఇస్తున్నారు. ఆమెతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. రవిచంద్రన్ గారితో వర్క్ చేయడం నా అదృష్టం. ఆయనతో పనిచేస్తున్న రోజులని నా జీవితంలో మర్చిపోలేను. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మా నాన్నగారు నాకోసం చాలా త్యాగాలు చేశారు. ఆయన కొడుకుగా పుట్టడం నా అదృష్టం.సెంథిల్ గారు నన్ను అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రతి ఫ్రేమ్ ని చాలా అద్భుతంగా తీర్చిదిద్దారు. విజువల్ గా ఈ సినిమా ప్రేక్షకులకు చాలా కొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. దేవిశ్రీ ప్రసాద్ గారి మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్గెస్ట్ ఎసెట్. శ్రీ లీల ఎనర్జిటిక్ కోస్టార్. చాలా డెడికేషన్ తో ఈ సినిమా చేశారు. జూలై 18న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. మీరందరూ గొప్ప మనసుతో ఆశీర్వదించి సినిమాకి మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను'అన్నారు.

హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా జర్నీ చాలా వండర్ఫుల్ గా జరిగింది. రాధాకృష్ణ గారు చాలా క్లియర్ విజన్ ఉన్న డైరెక్టర్. ఈ కథని చాలా అద్భుతంగా చెప్పారు. రవిచంద్రన్ గారితో కలిసి వర్క్ చేయడం చాలా గొప్ప ఎక్స్పీరియన్స్. జెనీలియా గారితో కలిసి పని చేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి స్ట్రాంగ్ పిల్లర్ నిర్మాత సాయి గారు. చాలా ప్రేమతో ఈ సినిమా చేశారు. ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు. శివన్న గారు ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. కిరీటితో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. డాన్స్ పెర్ఫార్మెన్స్ లో ఒక వెపన్ గా అనిపించారు. వైరల్ వయ్యారి సాంగ్ వైరల్ కావడానికి కారణం దేవిశ్రీప్రసాద్ గారు. ఆయన ఈ సినిమాకి అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు. జూలై 18న ఈ సినిమా వస్తుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.'అన్నారు

జెనీలియా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. కన్నడలో నా లాస్ట్ సినిమా శివకుమార్ గారితో చేశాను. అది నాకు చాలా స్పెషల్ ఫిలిం .మళ్లీ జూనియర్ తో ప్రేక్షకులు ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. కిరీటి ఒక న్యూ కమ్మర్ లాగా అనిపించడం లేదు. తన యాక్టింగ్ పెర్ఫార్మన్స్ డాన్స్ అద్భుతంగా ఉన్నాయి. కిరీటీ శ్రీలీల నాకు న్యూ కమర్స్ లాగా అనిపించలేదు. నెక్స్ట లెవెల్ లో ఉన్నారు. కిరీటి వండర్ఫుల్ యాక్టర్. శ్రీల బ్యూటిఫుల్ డాన్సర్. నిర్మాత సాయి గారు చాలా అద్భుతంగా ఈ ప్రాజెక్టుని తీర్చిదిద్దారు. రాధా గారు వండర్ఫుల్ డైరెక్టర్. ఆయన మరిన్ని గొప్ప సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. దేవిశ్రీప్రసాద్ గారి మ్యూజిక్ చాలా స్పెషల్ గా ఉంటుంది. జూలై 18న సన్మాని థియేటర్స్ లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.

డిఓపి సెంథిల్ కుమార్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. కిరీటి చాలా టాలెంటెడ్. చాలా హార్డ్ వర్క్ చేస్తాడు. తన యాక్షన్ డాన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. తన పర్ఫార్మెన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. అది మీరు సినిమాల్లో చూస్తారు. తనకి చాలా బ్రైట్ ఫ్యూచర్ ఉంది. ఈ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. రాధాకృష్ణ చాలా టాలెంటెడ్ డైరెక్టర్ . ఈ సినిమా కథ నాకు చాలా నచ్చింది. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. జులై 18న మీరందరూ థియేటర్స్ కి వచ్చి సినిమా చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756